Follow: @ANNTELUGU

ANN తెలుగు

# మహా పత్రిక

31-07-2025

గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 237 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## నేడే ఫైనల్ జడ్జిమెంట్

- ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుపై ఇవాళే తీర్పు
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు
- వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదని సుప్రీంను ఆశ్రయించిన నేతలు
- నేడు తీర్పు వెలువరించనున్న చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసుపై గురువారం సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనుంది. బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇక పిటిషన్లపై ఇప్పటికే పలుమార్లు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల

**టాప్ న్యూస్**

### రిజర్వేషన్లు పెంచలేరు..



- కాని బీసీని సీఎం చేస్తారా?
- మోదీకి చిత్తశుద్ధి ఉంటే ముందు ఆ పని చేయాలి
- రామచందర్ రావుకు బీఆర్ఎస్ నేత వినోద్ కుమార్ సవాల్
- బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందేనని డిమాండ్

03


### వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేదు



- యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరం
- బీజేపీ చీఫ్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫైర్

02

### నా వ్యక్తిగత జీవితంతో వాళ్లకేం పని?



- నచ్చిన దుస్తులు ధరించడం పూర్తిగా నా పర్సనల్
- భర్తకు, పిల్లలకు లేని అభ్యంతరం బయట వాళ్లకెందుకు?
- యాంకర్ అనసూయ హాట్ కామెంట్స్

03



# భారత్ పై అక్కసు

- 25శాతం టారిఫ్ బాదిన ట్రంప్
- ఆగస్టు 1 నుండి అమలు
- ట్రూత్ లోనూ అనుచిత వ్యాఖ్యలు
- భగ్గుమంటున్న ఇండియన్స్

“ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై పగతో రగిలిపోతున్నాడు. రష్యాతో మైత్రి, చైనాతో కూడా భారత్ చేయి కలిపే అవకాశాలున్నాయన్న అంచనాలతో అహంభావంతో.. నోటికొచ్చిన వ్యాఖ్యలు చేస్తున్నాడు. ముందునుండీ చెబుతున్నట్లు భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. చాలా కాలంగా భారత్ తమకు మిత్ర దేశంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయినప్పటికీ భారత్ విధిస్తున్న అధిక సుంకాల కారణంగా ఇన్నేళ్లలో అమెరికాతో చాలా తక్కువ వాణిజ్యం జరిగినట్టు ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. - మహా, ఢిల్లీ

వివరాలు 2లో





## బైపోల్ తర్వాతే స్థానికం

సర్కారు యోచన

**జూబ్లీహిల్స్ పై సీఎం ఫోకస్**

- ముగ్గురు మంత్రులు..
- 16మంది కార్పొరేషన్ ఛైర్మన్ లకు బాధ్యతలు
- అభ్యర్థిత్వంపై సీఎంతో మీనాక్షి, మహేష్ గౌడ్ భేటీ





## రాష్ట్రంలో మరో కొత్త డిస్కం

- ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించండి
- విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- విద్యుత్ శాఖపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమీక్ష

03

## ఫాం హౌజ్ లో నోట్ల కట్టలు

హైదరాబాద్ లో సిట్ అధికారుల సోదాలు

- 12 అట్టపెట్టెల్లో రూ. 11 కోట్ల నగదు లభ్యం
- శంషాబాద్ లో ఏపీ లిక్కర్ స్కాం ప్రకంపనలు

02



SRI GOLD
TRUSTED GOLD BUYERS

బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 99,820 |
| 22 క్యారెట్ | 91,500 |
| సిల్వర్ (కేజీ) | 1,16,000 |

## నింగిలోకి జీఎస్ఎల్వీ- ఎఫ్16

- నైసార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం
- ఇస్రో-నాసా కలిసి ప్రయోగించిన తొలి ఉపగ్రహం ఇదే
- ఈ శాటిలైట్ తయారీకి రూ.11,200 కోట్ల ఖర్చు
- పంటలు, ప్రకృతి విపత్తులు, భూకంపాలపై నైసార్ అంచనా








# బైపోల్ తర్వాతే స్థానికం

**హైదరాబాద్, మహా:**

బీసీ రిజర్వేషన్లపై కేంద్రం తేల్చే అవకాశాలు సన్నగిల్లిన నేపథ్యంలో ఈ అంశంపై పోరుబాటే శరణ్యమని రాష్ట్ర సర్కారు భావిస్తోంది. జూబ్లిహిల్స్ బై పోల్ అధికార కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమని, దీనిని ఎట్టిపరిస్థితుల్లో బంపర్ మెజారిటీతో గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచుతూనే జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పైనే పూర్తిగా ఫోకస్ పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇపుడు స్థానిక ఎన్నికలు నిర్వహించి కన్ ఫ్యూజ్ అయ్యే బదులు.. సెప్టెంబర్ లో రానున్న జూబ్లిహిల్స్ బైపోల్ పై ప్రధానంగా ఫోకస్ పెట్టి, ఈ విజయోత్సాహంతో స్థానిక ఎన్నికలకు వెళితే ఇంకా అదనపు ప్రయోజనం ఉంటుందని సర్కారు అంచనగా ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించగా, రిజర్వేషన్ల ఖరారుకు ఉన్న ఇబ్బందులు కోర్టుకు వివరించి అవసరమైతే మరింత గడువు కోరవచ్చని అభిప్రాయంతో ప్రభుత్వ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లపై ఇతర పార్టీలు కూడా కార్యాచరణ ప్రారంభించిన నేపథ్యంలో ఉప ఎన్నికల ద్వారానే ప్రజాభిప్రాయం కాంగ్రెస్ కు అనుకూలంగా ఉందన్న అభిప్రాయం కలిగించాలని, అవసరమైతే ఉప ఎన్నిక ముగియగానే జీహెచ్ఎంసీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందన్న చర్చలు కూడా సాగుతున్నట్లు తెలుస్తోంది.

**తుమ్మల, పొన్నం, వివేక్ కు బాధ్యతలు**

జూబ్లిహిల్స్ బై పోల్ పై హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్మిక శాఖా మంత్రి వివేక్ లకు బాధ్యతలు అప్పగించారు. వీరికింద మొత్తం 16మంది కార్పోరేషన్ ఛైర్మన్ లకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ భారీ ఆధిక్యత సాధించింది. మైనారిటీలు అధికంగా ఉండే ఈ నియోజకవర్గంలో మైనారిటీకే మరోసారి ఛాన్స్ దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా నియోజకవర్గ ఇన్ ఛార్జి అజరుద్దీన్ కే మొగ్గు కనబడుతుండగా, ఫహీం ఖురేషీ, ఫిరోజ్ ఖాన్ ల పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. బుధవారం ఏఐసీసీ ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లిహిల్స్ అభ్యర్థిత్వంపై చర్చించారు. మైనారిటీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఇన్ ఛార్జి కే ఛాన్స్ ఇచ్చే పరిస్థితులున్నాయి. జూబ్లిహిల్స్ ఉప ఉన్నిక దసరా ముందే అయిపోతుందని, దసరా సమయంలో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఎలా ఉంటుందని సర్కారు యోచిస్తోంది. అప్పటికి సర్కారు ఏర్పడి కూడా రెండేళ్ళు పూర్తవుతుంది.

# నేడే ఫైనల్ జడ్జిమెంట్

**హైదరాబాద్, మహా:**


అనర్హతపై జులై 31 తుది తీర్పును వెలువరించనుంది. ఇరు పక్షాల వాదనలను విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆ 10 మంది ఎమ్మెల్యేల భవితవ్యం రేపు తేలనుంది. అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై ఆ ఎమ్మెల్యేలతో పాటు, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. నేడు ఉదయమే తీర్పు వచ్చే చాన్స్ కనిపిస్తుంది.

**ఇరువైపులా వాదనలు పూర్తి..**

సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ఇరువైపులా వాదనలు గతంలోనే ముగిసాయి.. సుప్రీంకోర్టులో అసెంబ్లీ స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహిత్గి వాదన వినిపించారు.. అసెంబ్లీ సెక్రటరీ తరఫున అభిషేక్ సింఘ్వి వాదన వినిపించారు.. స్పీకర్ నిర్ణయానికి కాల పరిమితి విధించే విషయంలో ఎలాంటి తీర్పులు లేవని అభిషేక్ సింఘ్వి కోర్టుకు తెలుపగా, స్పీకర్ కు రాజ్యాంగం కల్పించిన విశేషాలను కోర్టులు ప్రశ్నించడానికి వీల్లేదని, ఒకసారి స్పీకర్ నిర్ణయం తీసుకున్నాకే జ్యూడిషియల్ సమీక్ష చేయొచ్చని స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహిత్గి వాదన వినిపించారు.. అంతేకాదు ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయకూడదంటూ వాదనలు వినిపించారు.. రీజనబుల్ టైమ్ అంటే ఏంటి? నాలుగేళ్లు గడిచినా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే చూస్తూ ఉండాలా..? అంటూ జస్టిస్ బీఆర్ గవాయి గత విచారణ సందర్భంగా స్పీకర్ తరపు న్యాయవాదులను ప్రశ్నించారు..


**పార్టీ మారిన ఎమ్మెల్యేలు వీరే..**

అరికెపూడి గాంధీ,
పరిగి శ్రీనివాస్ రెడ్డి,
ఎం.సంజయ్ కుమార్,
బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,
గూడెం మహిపాల్ రెడ్డి,
ప్రకాశ్ గౌడ్,
కాలే యాదయ్య,
కడియం శ్రీహరి,
దానం నాగేందర్,
తెల్లం వెంకట్రావు



# రష్యాలో భారీ భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై 8.8గా తీవ్రత నమోదు**
**జపాన్, అమెరికా, పసిఫిక్ తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ**
**13 అడుగుల ఎత్తులో ఎగసిపడుతున్న అలలు**



**ఇంటర్నెట్ డెస్క్, మహా:**

రష్యా తీరంలో బుధవారం భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్కకామ్చాట్‌స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్‌స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే వచ్చింది.

**3 మీటర్ల వరకు ఎగిసిపడ్డ అలలు..**

రష్యాలోని కురిల్ దీవులు, జపాన్‌లోని ఉత్తర ద్వీపమైన హక్కైడో తీర ప్రాంతాలను సునామీ తాకింది. హోనోలులులో సునామీ హెచ్చరిక సైరన్లు మోగాయి. భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరోకురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది

# భారత్ పై అక్కసు

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై పగతో రగిలిపోతున్నాడు. రష్యాతో మైత్రి, చైనాతో కూడా భారత్ చేయి కలిపే అవకాశాలున్నాయన్న అంచనాలతో అహంభావంతో.. నోటికొచ్చిన వ్యాఖ్యలు చేస్తున్నాడు. ముందునుండీ చెబుతున్నట్లు భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. చాలా కాలంగా భారత్ తమకు మిత్ర దేశంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయినప్పటికీ భారత్ విధిస్తున్న అధిక సుంకాల కారణంగా ఇన్నేళ్లలో అమెరికాతో చాలా తక్కువ వాణిజ్యం జరిగినట్టు ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.

**మొదటి నుండి అక్కసే**

భారత్, రష్యాతో వాణిజ్యం చేయడంపై ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు. రష్యా నుంచి భారత్ చాలా వరకు సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో చైనా, భారత్ ఉన్నాయని తెలిపారు. ఓ వైపు ఉక్రెయిన్‌లో రష్యా చేస్తున్న దాడుల్లో మరణాలను అడ్డుకోవాలని అందరూ చూస్తుంటే భారత్ మాత్రం రష్యా నుంచి కొనుగోళ్లు చేస్తోందని చెప్పారు. ఇది ఏ మాత్రం మంచిది కాదన్న ట్రంప్ ఇందువల్లనే అమెరికాలోకి దిగుమతయ్యే భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు చెప్పారు. రష్యాతో భారత్



వాణిజ్యం కారణంగా పెనాల్టీ కూడా విధించనున్నట్టు ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**ఆరో విడత వచ్చే నెల**

ట్రంప్ తాజా టారిఫ్స్‌పై ఇండియా స్పందించలేదు. వచ్చే నెల యూఎస్ బృందం భారత్‌కు రానుంది. 6వ విడత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించనుంది. ఈలోగానే ట్రంప్ భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. గతవారం ఇరుదేశాల మధ్య 5వ రౌండ్ చర్చలు వాషింగ్టన్‌లో జరిగాయి. భారత్ ప్రత్యేక కార్యదర్శి (డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్) రాజేశ్ అగర్వాల్, దక్షిణ, మధ్య ఆసియా అసిస్టెంట్ యూఎస్ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ ఈ చర్చలు జరిపారు. ఆగస్టు 1కి ముందే తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలనే లక్ష్యంతో ఇరుపక్షాలు ఈ చర్చలు జరిపాయి.

**టారిఫ్ వార్**

అమెరికాలో ట్రంప్ రెండోసారి అధికారంలో వచ్చాక అమెరికా దిగుమతులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లపై దృష్టి పెట్టారు. ఏప్రిల్ 2న అన్ని దేశాలపై ప్రతీకార సుంకాల మోత మోగించారు. ఆయా దేశాలు అమెరికాపై విధిస్తున్న సుంకాల్లో 50 శాతం విధించారు. భారత్‌పై 26 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ సమయంలో ప్రకటించారు. అనంతరం ఆయా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చునేందుకు 90 రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేశారు. అప్పటిదాకా అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించారు. అనంతరం ఆ గడువు ముగియడంతో ఆగస్టు 1 వరకు పొడిగించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌అక్టోబర్ నాటికి ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) మొదటి దశను పూర్తి చేయాలని ఇండియా, అమెరికా చూస్తున్నాయి. అంతకంటే ముందు మధ్యంతర వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో అమెరికాకు భారత్ ఎగుమతులు 22.8 శాతం పెరిగి 25.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మరోవైపు అమెరికా నుంచి భారత్ చేసుకుంటున్న దిగుమతులు 11.68 శాతం పెరిగి 12.86 బిలియన్ డాలర్లకు చేరాయి. కానీ తాజాగా ట్రంప్ భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం.

# రిజర్వేషన్లు పెంచలేరు..

**హైదరాబాద్, మహా:**

బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంగా చేస్తామంటున్నారని, బీసీలకు రిజర్వేషన్లు పెంచని వారు బీసీని సీఎం చేస్తారా? అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందే డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ భవన్‌లో మాజీ ఎంపీ వినోద్ మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం 243 డికి సవరణ చేస్తే బీసీల రిజర్వేషన్లు పెంచవచ్చు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఈ పని చేయవచ్చు. జీవో, ఆర్డినెన్స్‌ల ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదు. గతంలోనే కేసీఆర్ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి పంపారు. కేసీఆర్ పంపిన తీర్మానం, రేవంత్ రెడ్డి పంపిన బిల్లును పార్లమెంటులో చర్చించి ఆమోదించవచ్చు అని వినోద్ కుమార్ సూచించారు.

**ధర్నాలు డ్రామాలు కాదు..**

'బీసీ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది.



ఈ లోపే ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపి నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. సీఎం, మంత్రులు బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీ వెళ్లి ధర్నా చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు జరుగుతాయా..? జరగవా..? అని అందరూ చర్చించుకుంటున్నారు. ఆర్డినెన్స్ ఎపుడూ ఆమోదానికి నోచుకోదని మాకు ముందే తెలుసు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బీసీలను ఎందుకు మోసం చేయాలని చూస్తున్నాయని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నాలు చేయాల్సిన అవసరం లేదు. రాహుల్ గాంధీతో మాట్లాడి మోదీపై ఒత్తిడి పెంచవచ్చు. ధర్నాలు డ్రామాలు కాదు.. రాహుల్‌ను వెంట తీసుకుని రేవంత్ పీఎం దగ్గరకు వెళ్ళాలి. 243 డి కింద రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన ఎన్నో బిల్లులను పార్లమెంటు చట్టాలుగా చేసింది. కేసీఆర్ హయంలో పంపిన తీర్మానంతో రేవంత్ రెడ్డి పంపిన బిల్లును కలిపి పార్లమెంటు ఆమోదించాలి. బీసీలకు న్యాయ వ్యవస్థలో కేసీఆర్ రిజర్వేషన్లు లేకున్నా ఎన్నో అవకాశాలు కల్పించారు. అడ్వొకేట్ జనరల్ పదవిని బీసీలకు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే. చిత్తశుద్ధి ఉంటే చట్టాలతో పని లేదని కేసీఆర్ నిరూపించారు. మోదీ, రాహుల్ గాంధీ తలచుకుంటే పార్లమెంటులో ఏ బిల్లునైనా ఆమోదించవచ్చు' అని వినోద్ కుమార్ అన్నారు.



## మోదీ రెండుగంటల ప్రసంగంలో ట్రంప్ పేరే ఎత్తలే


**ఢిల్లీ, మహా :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్ విమర్శించింది. భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ దాదాపు 30సార్లు చెప్పిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ట్రంప్ ప్రస్తావన తీసుకురాలేదని లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అబద్ధం చెబుతున్నారని తెలిపేందుకు ప్రధాని మోదీకి ధైర్యం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో ఏదో అనుమానంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము ఎప్పుడూ అంగీకరించలేదని, అది ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అలాంటిది దీనిని వారు ఎందుకు అంగీకరించారని, ఇందుకు గల కారణాలు ఏంటో వారు దేశానికి చెప్పాలని ఖర్గే ప్రశ్నించారు. "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు. 'ట్రంప్ అబద్ధం చెబుతున్నారు, అలాంటి అర్థంలేని విషయాలను మేము సహించము' అని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించి, దేశ ప్రతిష్టను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పి ఉండాలి." అని ఖర్గే అభిప్రాయపడ్డారు.

# నచ్చిన డ్రెస్సులు వేసుకుంటా మీకేంటి

**హైదరాబాద్, మహా:**

తన మీద వస్తున్న ట్రోల్స్ పై అనసూయ భరద్వాజ్ ఏకంగా ఓ లెటర్ రిలీజ్ చేసింది. ఈ మధ్య నాపై కొందరు లేడీ యూట్యూబర్లు, సోషల్ మీడియాలో రకరకాల వీడియోలు చేస్తున్నారు. నాపై వచ్చే వీడియోలు, కామెంట్స్ పై చాలా వరకు సైలెంట్ గా ఉంటాను. కానీ ఈ మధ్య మహిళలు నా మీద పర్సనల్ గా వీడియోలు చేయడం తట్టుకోలేకపోతున్నా. వాళ్లు నా గురించి తెలుసుకుంటే బాగుంటుంది. నేను ఒక తల్లిగా, మహిళగా, భార్యగా అన్ని బాధ్యతలు నిర్వర్తిస్తున్నా. అదే టైమ్ లో నాకు నచ్చినట్టు డ్రెస్సులు వేసుకుంటా. దాంతో మీకు వచ్చిన ఇబ్బంది ఏంటి. నేను ఒక యాక్టర్ ను. నా డ్రెస్సింగ్ నా స్టైల్, గ్లామర్, కాన్ఫిడెన్స్ ను పెంచుతాయి. ఇవన్నీ నా వ్యక్తిత్వంలో భాగం. నేను తల్లి అయిన తర్వాత ఇలాంటి డ్రెస్సులు వేసుకోవడం అవసరమా అనుకోవచ్చు. కానీ తల్లి అయితే నా వ్యక్తిత్వాన్ని వదులుకోవాలా. నా ఫ్యామిలీ, నా పిల్లలు నేను ఎలా ఉంటానో అలాగే ప్రేమిస్తారు. వాళ్లు నాకు కంప్లీట్ గా సపోర్ట్ చేస్తున్నారు. నేను పాష్ గా లైఫ్ ను గడిపితే కొందరికి నచ్చకపోవచ్చు. నా డ్రెస్ లను బట్టి నేను విలువలు కోల్పోయానని అనుకోవద్దు. నాలాగా ఉండమని నేను చెప్పట్లేదు. అది నా ఇష్టం. మీకు నచ్చినట్టు మీరు లైఫ్ ను గడపండి. మీ లైఫ్ గురించి నేను తీర్పు ఇవ్వను. కాబట్టి నా మీద కూడా అదే గౌరవాన్ని కలిగి ఉండాలి.



మన మధ్య ఉన్న తేడాలను దాడులుగా మార్చకుండా అంగీకరించగలిగితే అందరం హ్యాపీగా జీవించొచ్చు అంటూ చెప్పుకొచ్చింది అనసూయ.

# ఫాం హౌజ్ లో నోట్ల కట్టలు

**హైదరాబాద్, మహా :**

ఫాంహౌజ్ లో దాచిన దోచిన నోట్ల కట్టలు పాములు బయటపడుతున్నాయి. సిట్ అధికారులు తవ్విన కొద్దీ మద్యం కేసు ప్రకంపనలు ఏపీ నుండి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రకంపనలను సృష్టిస్తున్న మద్యం కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్ననిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను అధికారులు గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ 40గా ఉన్న వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు బయటికొచ్చాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టుబడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది.రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు ఉన్న 12 అట్ట పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్లు సిట్ అధికారులు గుర్తించారు. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఈ స్కామ్‌లో దాదాపు రూ. 3500 కోట్లకు పైగా అక్రమాలు జరిగి



నట్లు సిట్ ప్రాథమికంగా గుర్తించింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్లు తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్ద తలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం.

శంషాబాద్ సమీపంలోని వర్ధమాన్ కాలేజీ వద్ద ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ యజమాని విజేందర్‌రెడ్డిగా గుర్తించారు. ఆయన తల్లి సులోచన పేరుతో ఫామ్‌హౌస్ ఉంది. అక్కడే వర్ధమాన్ కళాశాల క్రీడా ప్రాంగణం, వసతిగదులు ఉన్నాయి. స్టోర్ రూమ్‌లో బియ్యం బస్తాల మధ్య అట్టపెట్టెల్లో నగదు దాచి ఉంచారు. పక్కా సమాచారంతో వెళ్లిన ఆంధ్రప్రదేశ్ సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదు జప్తు చేశారు. పట్టుబడిన నగదుపై ఈడీ, ఐటీ దృష్టి సారించే అవకాశముంది. ఏపీ సిట్ తన తొలి ఛార్జిషీట్‌లోనే యూవీ డిస్టిలరీ పేరు ప్రస్తావించింది. 16 డిస్ట్రిలరీల ముడుపులే రూ. 1,677.68 కోట్లుగా సిట్ గుర్తించింది. రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థనే యూవీ డిస్ట్రిలరీస్. హైదరాబాద్‌లోని అరెట్ ఆసుపత్రి డైరెక్టర్లుగా తీగల ఉపేందర్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి ఉన్నారు. ఈ కేసులో సిట్ అధికారులు పక్కా ఆధారాలతో ఏ 40 గా ఉన్న వరుణ్ పురుషోత్తంను నిందితుడిగా చేర్చారు. సికింద్రాబాద్‌కు చెందిన పురుషోత్తం ఇంజినీరింగ్ చదివారు. హైదరాబాద్‌లోని ఓ కాఫీ షాపులో రూ. 32 వేల జీతానికి పని చేశాడు. ప్రవాసాంధ్రుడైన వైద్యుడి ద్వారా ఈ మద్యం కుంభకోణం ఉచ్చులో ఇరుక్కున్నాడు. పుదుచ్చేరిలోని లీలా డిస్టిలరీస్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్‌గా వరుణ్ విధులు నిర్వహించాడు. లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో కీలక వ్యక్తిగా ఉన్న వరుణ్‌కు విజయవాడ కోర్టు నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. అయితే మద్యం కేసు నమోదుతో కీలక వ్యక్తులు వరుణ్‌ను దేశం దాటించారు. మంగళవారం దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన వరుణ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతన్ని విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. మరింత సమాచారం కోసం వరుణ్‌ను సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. రాజ్ కెసిరెడ్డి తమిళనాడులోని ఎస్ఎన్‌జే షుగర్స్ సంస్థ డైరెక్టర్లను బెదిరించి, ఆ సంస్థ అనుబంధ లీలా డిస్టిలరీస్‌ను గుప్పిట్లో పెట్టుకున్నారు. తర్వాత ఆథరైజేషన్ ఇప్పించి వరణ్‌ను ఆపరేషన్స్ హెడ్‌గా నియమించారు. బ్యాంకు ఖాతా తెరిపించి రూ.10 కోట్ల వరకు చెక్ పవర్ కల్పించారు. మౌలిక సౌకర్యాలు కూడా లేని లీలా డిస్టిలరీస్‌కు ఏపీఎస్‌బీసీఎస్ నుంచి భారీగా ఆర్డర్లు ఇచ్చారు. 2020 జూన్ నుంచి 2024 మార్చి మధ్య ఏకంగా రూ.459 కోట్లు ఖాతాలో జమ చేశారు. వీటన్నింటిపై సిట్ పూర్తి ఆధారాలను కూడా సేకరించింది. ఈ మొత్తం వ్యవహారం గతంలో అధికారంలో ఉన్న నేతలు, అధికారుల కనుసన్నల్లోనే జరిగిందని భావిస్తున్న అధికారులు పెద్దల ప్రమేయంతో పాటు అందుకు కావాల్సిన ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## జూబ్లీహిల్స్ బైపోల్‌పై ఫిరోజ్ ఖాన్ కీలక వ్యాఖ్యలు

**మంత్రి పొన్నంకు కౌంటర్**

**హైదరాబాద్, మహా :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ నేత ఫిరోజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ, స్థానిక నాయకులకు మాత్రమే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు తాజాగా ఫిరోజ్ ఖాన్ కౌంటర్ ఇచ్చారు. 'బీఆర్ఎస్ అభ్యర్థి చనిపోవడంతో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సింపతీ ఉంది. స్థానికులకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తామనడం మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదు. టికెట్ ఎవరికి ఇవ్వాలనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుంది. జూబ్లీహిల్స్‌లో పార్టీ పోటీ చేస్తుంది.. ఒక వ్యక్తి పోటీ చేయదు' అని కాంగ్రెస్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ అన్నారు. అంతేకాదు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వయనాడ్‌లో పుట్టి పెరిగారా? వాళ్లెందుకు వయనాడ్‌లో పోటీ చేస్తున్నారు? అని ప్రశ్నించారు.

## ఎఎన్ఎన్ - మహా దూసుకుపోవాలి

**బిజెపి ఏపీ మీడియా ఇన్ ఛార్జి పాతూరి నాగభూషణం**

**హైదరాబాద్, మహా :**

ఎఎన్ఎన్ ఛానల్, మహా పత్రిక ప్రజాదరణతో తెలుగురాష్ట్రాల్లో దూసుకుపోవాలని ఏపీ బీజేపీ మీడియా ఇన్ చార్జ్ పాతూరు నాగభూషణం అన్నారు. మహా పత్రిక ఏపీ ఎడిషన్‌కు సంబంధించిన బ్రోచర్లను ఏపీ బీజేపీ మీడియా ఇన్ చార్జ్ పాతూరు నాగభూషణం, రామినేని ఫౌండేషన్ ఛైర్మన్ ధర్మా బుధవారం ఆవిష్కరించారు. ఎఎన్ఎన్ ఛానల్, మహాపత్రిక తెలుగు రాష్ట్రాల్లో తక్కువ వ్యవధిలో గొప్ప పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో సీఈవో కంది రామచంద్రారెడ్డి, అసోసియేట్ ఎడిటర్ గడ్డం కృష్ణమూర్తి, డిజిటల్, బిజినెస్ హెడ్ రాకేష్ పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాల ప్రకటనపై స్పందించిన భారత్

**ఢిల్లీ, మహా:**

ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావం ఏ మేరకు ఉంటుందనేదానిపై అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ వ్యవహారంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ''ద్వైపాక్షిక వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను గమనించాం. సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నాం. రైతులు, వ్యాపారవేత్తలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. బ్రిటన్‌తో ఇటీవల కుదుర్చుకున్న 'ఎఫ్‌టీఏ' సహా ఇతరత్రా వాణిజ్య ఒప్పందాల మాదిరిగానే.. ఈ వ్యవహారంలోనూ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం'' అని కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది.

## జీఎస్టీ ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మహా:**

వస్తు, సేవల పన్నుకు (జీఎస్టీ) సంబంధించి ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. వాణిజ్య పన్నుల శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ పరిధిలోని సంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని సీఎం సూచించారు. అదే సమయంలో చెల్లింపుదారులకు సంబంధించి అనుమానాలు, సందేహాల నివృత్తికి కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సెంటర్ నిర్వహణలో ఏఐను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. జీఎస్టీ, ఇతర పన్నుల విషయంలో పొరుగు రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి మేలైన విధానాలను స్వీకరించాలన్నారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వాణిజ్య పన్నుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## భారత్ పై ట్రంప్ టారిఫ్స్..

**అమెరికాపై చైనా ఫైర్**

**హైదరాబాద్, మహా:**

భారతదేశంపై ఇక నుంచి 25 శాతం ట్రేడ్ టారిఫ్స్ తోపాటు జరిమానా కూడా విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో చైనా మండిపడింది. టారిఫ్ యుద్ధాలకు విజేతలు ఉండరంటూ ట్రంప్‌కు చైనా కఠినమైన సందేశమిచ్చింది. భారత్ కు అగ్రదేశాలు రష్యా, చైనా మద్దతుగా నిలవడంతో ట్రంప్ పై ఒత్తిడి తీవ్రమైంది.

## ప్రధానికి సింధూరం విలువ తెలుసా?

- ఎనిమిది దేశాల్లో చక్కర్లు కొట్టారు కానీ..
- పహల్గాం బాధిత కుటుంబాలను కలిశారా?
- రాజ్యసభలో నిప్పులు చెరిగిన రేణుకా చౌదరి

**హైదరాబాద్, మహా:**

రాజ్యసభ లో ఆపరేషన్ సిందూర్‌పై బుధావరం అధికార, విపక్ష పార్టీ మధ్య వాడివేడి చర్చ జరిగింది. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ ఆపరేషన్ సిందూర్‌పై చర్చను మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సభ్యురాలు ఆపరేషన్ సిందూర్‌పై రేణుకా చౌదరి మాట్లాడుతూ..ప్రధానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎనిమిది దేశాల్లో చక్కర్లు కొట్టొచ్చారు.. కానీ, పహల్గామ్ ఉగ్రదాడిలో బాధితులను కలిసేందుకు మాత్రం ప్రధాని నరేంద్ర మోడీకి సమయం లేదా అని ఫైర్ అయ్యారు. ఇంతటి విషాదం జరిగి మృతుల కుటుంబాలు షాక్‌లో ఉంటే వారిని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. అసలు ప్రధానికి ఆడబిడ్డ నుదుటిపై ఉన్న సింధూరం విలువ తెలుసా అని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ లీడర్లను సర్కస్ ఆట ఆడిస్తా



- ఎంత ఎగిరినా మూడేళ్ల తర్వాత సినిమా చూపిస్తాం
- కాంగ్రెస్ నాయకుల ఉడత ఊపులకు మేం భయపడం
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజం

**యాదాద్రి భువనగిరి, మహా:**

సాగునీటి విషయంలో సీఎం రేవంత్ సోయి లేకుండా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. మోత్కూరులో మోత్కూరు, అడ్డగూడూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. 2018లో నల్గొండ నాయకులను ఓడగొట్టే బాధ్యత తీసుకున్నా, అందరిని ఓడించిన.. ఇప్పుడు వీళ్లందరినీ సర్కస్ ఆడించే బాధ్యత తీసుకుంటా, వీళ్ళతో ఆడిస్తా. కాంగ్రెస్ నాయకుల ఉడతా ఊపులకు మేము భయపడం. కేటీఆర్ రేవంత్ రెడ్డిని హౌలే అంటే బండి సంజయ్ ఒకటే ఏడుస్తున్నాడు. బండి సంజయ్‌కి ఏం సంబంధం అసలు? కాంగ్రెస్ మంత్రులు ఏమో మేము అనలేకపోయినా కేటీఆర్ అన్నాడు అని సంతోష పడుతుంటే.. బీజేపీ మంత్రులు ఏమో ఏడుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హౌలే అంటేనే మీకు అంత కోపం వస్తుంది కదా.. అలాంటిది తెలంగాణ కోసం చావు అంచులదాకా వెళ్లిన కేసీఆర్‌ని లాగులో తొండలు వేస్తా, గుడ్లు పీకి గోలీలు ఆడుతా, పేగులు తీసి మెడలో వేసుకుంటా, ఉరి తీస్తా, పెట్రోల్ పోసి సంపుతా అన్నప్పుడు కేటీఆర్ హౌలే అని అంటే తప్పేముంది అని ప్రశ్నించారు. మోదీ తెలంగాణలో ఈడీ రైడ్స్ కేసీఆర్ మీద బీఆర్ఎస్ పార్టీ మీద చేయిస్తున్నాడు. తమిళనాడులో అక్కడి స్టాలిన్ ప్రభుత్వం మీద ఈడీ రైడ్స్ అవుతున్నాయి.. కానీ ఇక్కడ తెలంగాణలో రేవంత్ ప్రభుత్వాన్ని మోదీ కాపాడుతున్నాడు. మోదీ శత్రుత్వం చూపించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద, రేవంత్ రెడ్డి మీద చూపించాలి కానీ ఇక్కడ వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ మీద చూపిస్తున్నాడు అని వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కం

- ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించండి
- విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- విద్యుత్ శాఖపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమీక్ష

**హైదరాబాద్, మహా:**



రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేయడానికి అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సంస్కరణల్లో భాగంగా కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంధన శాఖపై ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ లతో పాటు కొత్తగా మరో డిస్కమ్‌ను ఏర్పాటు చేసి దాని పరిధిలోకి వ్యవసాయ రంగంతో పాటు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు, కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్నీ తీసుకురావాలని సూచించారు. దీనికి రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని చెప్పారు.

**రుణాలతో డిస్కమ్‌లు డీలా..**

కొత్త డిస్కమ్ ఏర్పాటు వల్ల ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి గారు అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని చెప్పారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని అదేశించారు. 10 శాతం వరకు వడ్డీపై తీసుకున్న రుణాలతో డిస్కమ్‌లు డీలా పడ్డాయని, వాటిని తక్కువ వడ్డీ ఉండేలా రీస్ట్రక్చర్ చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, జిల్లాల వారీగా కలెక్టర్లు అనువైన భవనాలను యుద్ధప్రాతిపదికన గుర్తించాలని చెప్పారు.

**సోలార్ రూఫ్‌టాప్ షెడ్స్..**

ఆర్ అండ్ బీ శాఖతో సమన్వయం చేసుకుని రాష్ట్ర సచివాలయానికి సౌర విద్యుత్ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎండాకాలంలో సచివాలయంలో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారిన నేపథ్యంలో వాహనాల పార్కింగ్‌నకు అనువుగా సోలార్ రూఫ్‌టాప్ షెడ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకం రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో అమలు చేయాలని నిర్దేశించారు. వచ్చే మూడేళ్లలో 2 లక్షల 10 వేల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.

## నింగిలోకి జీఎస్ఎల్‌వీ- ఎఫ్16

**తిరుపతి, మహా:**

నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీఎఫ్16 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. 'నాసా, ఇస్రో సింథటిక్ ఎపెర్చర్ రాడార్' భూపరిశీలన ఉపగ్రహం ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్‌వీఎఫ్16 వాహక నౌక.. 2,393 కిలోల బరువున్న 'నైసార్' ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఇస్రోనాసా కలిసి ప్రయోగించిన తొలి ఉపగ్రహం ఇదే. అత్యంత ఖరీదైన ఉపగ్రహంగానూ నిలిచింది. దీని కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లను సమకూర్చగా.. భారత్ 90 మిలియన్ డాలర్లను ఇచ్చింది.

**ఇస్రో, నాసా సంయుక్తంగా..**

దీన్ని ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ), నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్‌లు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. దీంతో నైసార్ (నాసాఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్) అని పేరు పెట్టారు. వివిధ పరిశోధనల్లో కొత్త ఒరవడిని ఇది తీసుకురానుంది. రెండు సింథటిక్ అపర్చర్ రాడార్లు (సార్) అమర్చిన తొలి ఉపగ్రహం ఇదే. ఇస్రోనాసా కలిసి ప్రయోగిస్తున్న తొలి ఉపగ్రహం ఇదే. భారత్ అమెరికా అంతరిక్ష సహకారంలో దీనిని తొలి అడుగుగా భావిస్తున్నారు. ఇప్పటికే యాక్సిమ్ మిషన్ కింద భారత వ్యోమగామి శుభాంశు శుక్లాను అమెరికా అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా నైసార్ భవిష్యత్తులో ఇచ్చే సమాచారంతో పంటలు, ప్రకృతి విపత్తులు, భూకంపాలు, హరికేన్లను అంచనావేసి.. వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధం కావచ్చు.

## 700 కోట్ల గొర్రెల పంపిణీ స్కీం

- చిక్కుల్లో మాజీ మంత్రి తలసాని
- ఈడి అదుపులో తలసాని మాజీ ఓఎస్డీ కల్యాణ్
- పది చోట్ల సోదాలు.. 7గంటల పాటు విచారణ

**హైదరాబాద్, మహా:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్‌డీ కళ్యాణ్ కుమార్‌ను ఈడీ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. గొర్రెల పంపిణీ స్కీంలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగినట్లు ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు కళ్యాణ్ ఇంటితో సహా హైదరాబాద్‌లోని మొత్తం పది ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లు, భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. కళ్యాణ్‌ను సుమారు 7 గంటల పాటు విచారించినట్లు సమాచారం. ఈ కేసు గత ప్రభుత్వం హయాంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ స్కీంలో జరిగిన ఆర్థిక అక్రమాలకు సంబంధించినది కాగా... ఈ స్కీంలో రూ. 700 కోట్ల నిధులు దుర్వినియోగం అయినట్లు ఏసీబీ ఆరోపించింది. కళ్యాణ్ కుమార్, తెలంగాణ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈఓ సబావత్ రామ్‌చందర్‌తో కలిసి, నకిలీ లబ్ధిదారుల పేరిట భారీగా నిధులను దారి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురు అధికారులు, మధ్యవర్తులు అరెస్టయ్యారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎమ్ఎల్ఏ) కింద కేసును నమోదు చేసి, ఆర్థిక లావాదేవీలను ఈడీ పరిశీలిస్తోంది. ఈ స్కీంలో భారీగా నిధులు నకిలీ ఖాతాలకు బదిలీ అయినట్లు ఏసీబీ గుర్తించింది. ఇందులో కళ్యాణ్ కీలక పాత్ర పోషించినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే తలసాని ప్రత్యేక అధికారి కావడంతో ఈ అంశంలో మాజీ మంత్రి తలసానికి చిక్కులు తప్పవని అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్య పరిష్కారం



- సచివాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమైన మంత్రి సీతక్క
- సమస్యల పరిష్కారంతో మంత్రిని సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**హైదరాబాద్, మహా :**

ఉపాధి హామీ పథకంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల వేతన అసమానతలకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రస్తుతం విధుల్లో ఉన్న 7111 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు సమాన వేతనం అమలు చేయాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ లందరినీ ఒకే కాటగిరిలో చేర్చి ఒకే రకమైన వేతనాన్ని అమలు చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం మంత్రి సీతక్కతో ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశమై తమ సమస్యలను వినిపించారు. దీనిపై స్పందించిన మంత్రి, వారికిచ్చిన హామీ మేరకు సర్క్యూలర్ 4779 రద్దు చేయాలని సూచించారు. ఈ సర్క్యూలర్ ద్వారా గత ప్రభుత్వంలో తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్ల పునర్నియామకం సాధ్యాసాధ్యాలపై సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. మండల ఆఫీసుల్లో ఉపాధి హామీ విభాగంలో పనిచేస్తున్న 540 మంది ఎంపీసీ అటెండర్ ల జీతాలను వారి విజ్ఞప్తి మేరకు నేరుగా వారి సొంత ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. అదే విధంగా, ఫీల్డ్ అసిస్టెంట్లను ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులుగా మార్చే అంశం, వేతనాల పెంపు, తదితర న్యాయపరమైన, ఆర్థికపరమైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అంశాలను కేబినెట్‌లో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## అర్హులకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాదే

- పేదల ఇంటి పెద్ద కొడుకులా మీతో ఉంటా
- పదేళ్లలో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- రెవెన్యూ, గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం, మహా:**




'ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను' అని మంత్రి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే.. పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని, ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తు చేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమం పై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు

- ఈడీ విచారణకు హాజరైన ప్రకాష్‌రాజ్
- అయిదు గంటల పాటు ప్రశ్నించిన అధికారులు
- ఇక నుంచి బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయనన్న నటుడు

**హైదరాబాద్, మహా :**



బెట్టింగ్ యాప్‌ల కేసులో ప్రముఖ నటుడు ప్రకాష్‌రాజ్ విచారణ ముగిసింది. దాదాపు ఐదు గంటల పాటు ఆయన్ని ఈడీ అధికారులు విచారించారు. విచారణ సందర్భంగా ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డు చేశారు. ముఖ్యంగా జంగిల్ రమ్మీ బెట్టింగ్ యాప్‌లో ప్రమోట్ చేసిన వ్యవహారంపై ప్రకాష్ రాజ్‌కు ఈడీ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఆ యాప్ ప్రమోషన్‌లో భారీగా ప్రకాష్ రాజ్ నగదు తీసుకున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో యాప్ ప్రమోషన్‌లో భాగంగా ఎంత నగదు వచ్చిందనే కోణంలో ఆయన్ని విచారించినట్లు తెలుస్తుంది. జంగిల్ రమ్మీ యాప్ ద్వారా తనకు ఒక్క పైసా నగదు కూడా రాలేదని ఈ సందర్భంగా ఈడీ అధికారులకు ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. అయితే 2016లో జంగిల్ రమ్మీ యాప్‌ను తాను ప్రమోట్ చేశానని ఈడీ అధికారులకు ప్రకాష్ రాజ్ తెలిపారు. దుబాయ్‌కి చెందిన బెట్టింగ్ యాప్స్ నుంచి ప్రకాష్ రాజ్ లావాదేవీలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. ఆ దిశగా ఆయన్ని విచారించారు. దుబాయ్ నుంచి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్స్‌ను పలువురు ప్రముఖ నటుటు ప్రమోట్ చేశారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులకు బెట్టింగ్ యాప్స్ ద్వారా వచ్చిన నగదును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. అందులోభాగంగా గత ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను వారు పరిశీలించారు. అలాగే గతంలో జరిగిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై వారికి ప్రకాష్ రాజ్ స్పష్టత ఇచ్చారు. జంగిల్ రమ్మీతో కాంట్రాక్ట్ పూర్తయ్యాక.. మళ్లీ రెన్యూవల్ చేయలేదని వారికి స్పష్టం చేశారు. అలాగే భవిష్యత్తులో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయనని ఈడీ అధికారుల ఎదుట ప్రకాష్‌రాజ్ స్పష్టం చేసినట్లు తెలుస్తుంది.

కానీ జంగిల్ రమ్మీ యాప్ యాజమాన్యంతో తనకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరగ లేదని ఈడీ అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. బెట్టింగ్ ఆడి ఎవరు మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు. బెట్టింగ్ యాప్స్ కేసులో నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరుకావాలని ఈడీ నోటీసులో పేర్కొంది.

పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేసిన సంగతి తెలిసిందే. నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365.. తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతో పాటు కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది.


ANN SCHOOL OF JOURNALISM
ANN TELUGU
ESTD.2025
ANN SCHOOL OF JOURNALISM
(ONLINE)
ఆధునిక మీడియా అవసరాలకు అనుగుణంగా అనుభవజ్ఞులతో ఆన్ లైన్ తరగతులు
DURATION
8 WEEKS
LANGUAGE
TELUGU
INTERNSHIP OPPORTUNITY WITH ANN TELUGU/ MAHAA PATRIKA
FOR ADMISSIONS CONTACT:
+91 99891 89875
WWW.ANNSCHOOLOFJOURNALISM.COM


# కమిషనర్ జీ.. జర దేకో.

## ఒకే ఇంటి నెంబర్ పై రెండు ఇళ్ల నిర్మాణాలకు పర్మిషన్

### ఒకటి సక్రమమైతే మరొకటి అక్రమ నిర్మాణం

- బల్దియా అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం
- అధికారుల పనితనానికి తలపట్టుకుంటున్న యజమాని
- ప్రజావాణిలో వినతులతో మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు

**వరంగల్ మహా;** బల్దియా పరిధి లోని 42వ డివిజన్ రంగశాయి పేట్ పద్మశాలి వీధి లోని యజమాని మనం రమణమ్మ ఇంటి నిర్మాణానికి 19421/ఎ గల నెంబర్ పై బల్దియా అధికారులు అనుమతులు మంజూరు చేస్తారు ఇల్లు పూర్తి అవుతుంది ఇది సక్రమం.. అదే వీధిలోని పై తెలిపిన ఇంటి నెంబర్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ధరణ రాణి అనే ఆమె కు ఇదే నెంబర్ పై ఓ ఇంటి నిర్మాణం జరుగుతున్నది ఇది అక్రమ నిర్మాణం అని రమణమ్మ తో పాటు స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరిస్తున్నారని ఎన్నిమార్లు బల్దియా లో సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కమిషనర్ ను కలిసి అధికారులకు ఫిర్యాదులు అందించినప్పటికీ ఎటువంటి ఫలితం లేదని బాధితురాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులుగా కండ్ల ముందరే అక్రమంగా జీ ప్లస్ వన్ బిల్డింగ్ నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోకుండా ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారుల పై టౌన్ ప్లానింగ్ అధికారి అనిల్ కుమార్ అపహస్యంగా మాట్లాడుతున్నారని ఇంటి యజమానురాలు వాపోయారు. ఒకరి ఇంటి నెంబర్ పై మరొకరికి కేటాయింపు చేయడం ఎంతవరకు సమంజసం అని రమణమ్మ ప్రశ్నిస్తున్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ల లాలూచీ, నిర్లక్ష్యం వల్ల గతంలో కూడా నగరంలో ఇలాగే అనేక ఇంటి నెంబర్ల విషయంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ప్రజావాణిలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని టౌన్ ప్లానింగ్, టాక్స్ సెక్షన్ అధికారులు నగరంలో సాగుతున్న అక్రమ నిర్మాణాలకు, ఇంటి నెంబర్ల విషయంలో అడ్డుకట్ట పడేనా..? వరంగల్ మహానగర పాలక సంస్థ అధికారులు కళ్లు తెరిచి నిద్రపోతున్నారన దానికి ఇంతకంటే సాక్ష్యం ఉండదేమో? అసలు లేదేమో? విధుల పట్ల బాధ్యత లేని ఇలాంటి అధికారులు, సిబ్బంది వల్ల నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరి విధుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది 42వ డివిజన్ రంగశాయి పేట లోని సాగుతున్న ఓ ఇంటి అక్రమ నిర్మాణం. ఈ విషయమై బాధితురాలు ఫిర్యాదు చేసినా.. అధికారులు పట్టించుకోవడం పక్కనపెట్టి.. దగ్గరుండి మరీ ఇల్లు కట్టిస్తుండడం విస్మయం కలిగిస్తోందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ విషయం పై పలుమార్లు అధికారుల చుట్టు తిరగగా నోటీసులు జారీ చేసి అధికారులు తమ పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారు. అక్రమ నిర్మాణం మాత్రం ఆగడం లేదు. ఒకరిద్దరు అధికారులు నోటీసులు ఇవ్వడానికి వచ్చి.. తమ బాధ్యత అంతవరకే అన్నట్లుగా కళ్లెదుటే పనులు సాగుతున్నా.. నోరు మెదపకుండా వెనుదిరిగి వెళ్లడం.. అధికారుల బాధ్యతారాహిత్యానికి నిలువెత్తు నిదర్శనం. మరి.. రమణమ్మ పేరిట ఉన్న 19 4 21/ఏ ఇంటి నంబర్‌ను మరొకరికి అధికారులు ఎలా కేటాయిస్తారు? కళ్లు తెరిచి నిద్రపోతున్నారా? నిద్రలో ఉండి సంతకం చేశారా? అనేది బల్దియా ఉన్నతాధికారులకే తేలియాలి..!



App No. 9130202538 / 2025

Date: 22-01-2025


PROPERTY TAX ASSESSMENT NOTICE

In exercise of the powers conferred on Municipal Commissioner under Sections 58 and 92 of Telangana Municipalities Act, 2019, assessment of Property Tax is made as follows as per the information furnished by the applicant/available information:

| | |
|---|---|
| Name of the Assessee | DARNA RANI |
| S/o, W/o, D/o | DARNA RAVI |
| Address & Location of the Property | RANGASHAIPET, PADMASHALI STREET |
| Zone No./ Village Name | GWMC-KASHIBUGGA |
| Door No. allotted | 19-4-21/A |
| PTIN Number (Property Tax identification Number) | 1116285194 |
| Reason for Assessment | |
| Property Tax effect Period | 2024-2025-1 |
| Plinth Area and Usage of the Building | |

| Floor No. | Total Plinth Area | Usage | Total ARV | Total Capital Value | Tax levied per Half year. |
|---|---|---|---|---|---|
| 0 | 16.9 | RESIDENTIAL_A | 684 | 0 | 252 |
| 1 | 23.87 | RESIDENTIAL_A | 948 | 0 | 354 |
| Total Yearly Property Tax | | | 1212 | Total Half year Tax | 606 |

TERMS AND CONDITIONS
1. This assessment order does not amount to regularisation of un-authorised constructions if any or made against sanctioned plan.
2. This assessment will be deemed to be cancelled, if it comes to notice that it has been obtained by fraud / deceit or mistake of fact.
3. This assessment doesn't confer any right on the site
4. The assessment order does not amount to regularisation of occupation of Government lands or objectionable lands.
5. The assessee if not satisfied with this assessment, she/he can file a revision petition before the Municipal Commissioner wit hin 30 days from the date of receipt of this notice.
6. The Assessee shall pay Property Tax every year before 30th June, for 1st half year and 31st December for 2nd half year tax to avoid payment of penalty.
7. If the Assessee fails to pay in above specify time is liable to pay simple interest of 2% per Month.
8. The Assessee can pay advance tax for complete year in advance i.e before 30th April of every year to avail 5% Rebate on Property Tax.
9. If the tax payer defaults to pay the tax in the prescribed period, theCommissioner after giving a notice to the defaulter owner or occupier disconnect the services of the premises. 10. The Municipality is empowered to recover any arrears due towards any amount towards Municipal Revenue by



వరంగల్ మహానగర పాలక సంస్థ
వరంగల్
రశీదు

సంఖ్య : 49378

తేదీ : 14/Ju 20

శ్రీమతి/శ్రీ V RAMANAMMA ఇంటి నెంబర్ 19-4-21/A నివాసము PADMASHALI VEEDI వరంగల్ గారి నుండి Illegal Construction ఆర్జీ స్వీకరించనైనది. దారకస్తుదారుని మొబైల్ నంబర్ 9849350461,సంబంధిత అధికారి పేరు KONDAVENI ANIL KUMAR (TOWN PLANNING SUPERVISOR) అధికారి మొబైల్ నెం 9100908360

సూచన:
1.ఇది కంప్యూటర్ రశీదుకు భౌతిక సంతకం అవసరం లేదు.

**సంబంధిత అధికారులదే తప్పిదం?**

ఈ ఒక్క నిర్మాణమే కాదు, బల్దియా పరిధిలోని 66 డివిజన్లలో సాగుతున్న పలు అక్రమ నిర్మాణాల వెనుక అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు బహిరంగంగా ఉన్నాయి. ఇందుకు గ్రీవెన్స్‌సెల్‌లో ప్రతీ వారం వస్తున్న ఫిర్యాదులే ఇందుకు నిదర్శనం. చదీచప్పుడు కాకుండా ఆఫీసుల్లో కూర్చొనో, హోటళ్లలో విందులు చేస్తూనో అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడంలో బల్దియా టౌన్‌ప్లానింగ్ విభాగానికి వెన్నతో పెట్టిన విద్యగా మారిందని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఎవరు ఏమనుకున్నా.. నెలనెల ప్రజాధనం నుంచి వేతనం తీసుకోవడమే కాకుండా అక్రమార్జనకు అలవాటు పడి.. అధికారులు అక్రమ నిర్మాణాలకు అండదండల అందిస్తున్నారని.. ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతున్నారు. భూ తగాదాలు సృష్టిస్తున్నారని అమాయకులకు అన్యాయం చేస్తున్నారని ప్రజల వాదన. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం భూతగాదాలను పరిష్కరించేందుకు ప్రత్యేక చట్టం తీసుకొస్తే.. అధికారులు మాత్రం తప్పుల మీద తప్పులు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**కమిషనర్ అక్రమ నిర్మాణాలను, సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకొనేనా?**

నగరంలో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులపై కనీసం చర్యలు చేపడతారని కమిషనర్ పై నమ్మకంతో బాధితులు ప్రతీ వారం గ్రీవెన్స్‌ను ఆశ్రయిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. కానీ, ఏ ఒక్క అధికారి కూడా గ్రీవెన్స్ ఫిర్యాదుల పై స్పందించిన దాఖలాలు లేవనే చెప్పుకోవాలి. కేవలం నోటీసులు జారీ చేసి.. చేతులు దులుపుకోవడం తప్ప.. ఇప్పటివరకు నగరంలో సాగుతున్న ఒక్క అక్రమ నిర్మాణాన్ని కూడా అధికారులు ఆపలేక పోయారనేది వారితో పాటు ప్రజలందరికీ తెలిసిందే. ప్రస్తుత కమిషనర్ అయినా ఈ అక్రమ నిర్మాణాల పై ఉక్కుపాదం మోపుతారా? అడ్డగోలుగా అనుమతులిచ్చే అధికారులను గుర్తించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటారా? ప్రజల మధ్య వైషమ్యాలు రగిలించేలా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై కొరడా ఝులిపిస్తారా? వేచిచూడాల్సిందే.


## ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం

- ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్యే అవాకులు చేవాకులు మానుకోవాలి
- మా కృషివల్లే నియోజకవర్గానికి నిధులు
- ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య



**ఆదిలాబాద్, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలోనే 10 సంవత్సరాల అభివృద్ధి బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిందని, కెసిఆర్ చేసిన ధ్వంసాన్ని పూడ్చ గలిగామని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య అన్నారు. బోథ్ పట్టణ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉంచిన బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే 18 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన బాగుందని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఎన్నడు లేని విధంగా ప్రజల అవసరాలు తీర్చే విధంగా పొలంబాట, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు, పోడు భూముల,ఆదివాసుల వ్యవసాయ సహకారం కై సోలార్ మోటార్ పంప్ సెట్ లు, ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సభ్యుల ద్వారా నిధులు మంజూరు చేసిందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పక్కాభవనాలు మంజూరు చేస్తుందని, నియోజకవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని దేనని కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తామే తెచ్చామని డంబికాలు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలాలను సమానంగా చూడటం లేదని కొన్ని మండలాలపై వివక్ష చూపెడుతున్నారని ఇకపై అన్ని గ్రామాలకు, అన్ని మండలాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కె పాండురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, నేడుగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీర సింగ్,షేక్ అబూద్, సద్దాం, గాజుల అశోక్, కిషన్, సీనియర్ నాయకులు శివుడు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ వైద్య విద్యార్థి ఆత్మహత్య



**ఆదిలాబాద్, మహా :** రిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్న వైద్య విద్యార్థి సాహిల్ చౌదరి తన గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం స్థానికంగా కలకలం రేపింది. చదువులో చురుకైన విద్యార్థిగా గుర్తింపు పొందిన ఆయన... ఆత్మహత్యకు పాల్పడడంతో తోటి విద్యార్థులు, అధ్యాపకులు విస్తుపోయారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ కు చెందిన సాహిల్ చౌదరి బుధవారం ఉదయం తోటి విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసిన అనంతరం క్లాస్ రూమ్ కు వెళ్ళే సమయంలో హాస్టల్ గదిలోని తన రూమ్ కి వెళ్లి ఉరేసుకున్నాడు. అటుగా వెళ్తున్న మెడికోలు గమనించి డోర్ పగలగొట్టి బయటకు తీసుకువచ్చారు. వెంటనే ఎంఐసీకి తరలించి సి.పీ.ఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, టూ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సి.ఐ కరుణాకర్ రావు, పోలీసులు ఆత్మహత్యకు గల కారణాల పై విచారణ జరిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న గదిని రిమ్స్ డైరెక్టర్ పరిశీలించారు. ఈ ఘటనపై త్రీ మెన్ కమిటి వేయడంతో పాటు అంతర్గత విచారణ జరిపిస్తామని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. చదువులో చురుగ్గా ఉండే విద్యార్థి హఠాత్తుగా ఆత్మహత్యకు పాల్పడడం విస్మయం కలిగించిందని అన్నారు. విద్యార్థి తల్లితండ్రులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. సాహిల్ సెల్ ఫోన్ ఆధారంగా ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారని తెలిపారు.

## రాజ్యాంగం పై అవగాహన ఉండాలి




**తలమడుగు మహా:** ప్రతి ఒక్కరికి చట్టాల పై అవగాహన ఉండాలని తాసిల్దార్ రాజ్ మోహన్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ డివిఎంసి సభ్యులు ఐండ్ల శశికాంత్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజలందరికీ కూడా భారత రాజ్యాంగంపై అవగాహన ఉండాలని సూచించారు. అందులోని ముఖ్యమైన మనిషికి ఓ రక్షణగా నిలిచే పౌర హక్కులు, ప్రాథమిక హక్కులు పై ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ప్రతి నెల చివరి తేదీ రోజు మండల అధికారుల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటూ ఆ రోజు ప్రజలకు హక్కులపై అవగాహన కల్పిస్తూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఆర్ ఐ రోహిదాస్, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## 3 కోట్ల 10 లక్షలతో 15 ఫీట్ల రోడ్లు



**మందమర్రి, మహా :** 3 కోట్ల 10 లక్షల రూపాయలతో 15 ఫీట్ల రోడ్లు నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతిపాదనలు చేశాయని ఆ యూనియన్ మందమర్రి బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం రెండవ జూన్ భగత్ సింగ్ భవన్ కార్యాలయం ఆవరణలో 15 ఫీట్ల సిసి రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షణను సివిల్ అధికారులు, యూనియన్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, తాగునీరు, విద్య, వైద్యానికి స్థానిక జీఎం జి దేవేందర్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం సివిల్ అధికారులతో సీసీ రోడ్డు నిర్మాణం కొలతలు చేపట్టారు. రోడ్డు వేసే క్రమంలో ఎలాంటి అంతరాయాలు కరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు భీమానాధుని సుదర్శన్, సహాయ కార్యదర్శి కంది శ్రీనివాస్, కలువల శ్రీనివాస్, ఓదెలు, రాయబారపు వెంకన్న, ఎండి రసూల్, బియ్యాల పద్మ, సాధన వేణి ప్రభాకర్, ఓ రాజశేఖర్, సుంకరి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి



**వరంగల్ మహా;** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య.శారదా అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను కలెక్టర్ నేరుగా కలిసి, వారు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రావెల్ ఇసుక సిమెంట్ ఐరన్ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇందిరమ్మ లబ్ధిదారుల కొనుగోలు చేయాలని, మేస్త్రీలకు అధిక ధర చెల్లించకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అదే గ్రామంలో గొర్రెలు మేకలకు పశు సంవర్ధక శాఖ ద్వారా వేస్తున్న బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలను పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో పారి శుద్యం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, పశు వైద్య అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పించిన కుమ్మరి కులస్తులు

**వరంగల్ మహా;** శ్రావణమాసం సందర్భంగా కుమ్మరి కులస్తులు శ్రీ పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పించారు . వరంగల్ నగరం 27వ డివిజన్ గోవిందరాజుల గుట్ట ప్రాంతంలోని ఓరుగంటి వారు గురువారం స్టేషన్ రోడ్ లోని శ్రీ పోచమ్మ ఆలయానికి పెద్ద ఎత్తున డప్పు సప్పులతో వైభవంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. మొదటగా ఈ బోనాల జాతరకు స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ కొబ్బరి కాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించారు. శ్రావణమాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో చేసుకునే బోనాల పండుగ సందర్భంగా నగర ప్రజలకు, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల ప్రకాష్, తో పాటు సాగర్, భజరంగ్ ధళ్, కుమ్మరి తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు



**షాద్ నగర్, మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వేములనర్వ, పుట్టోని గూడ, తులవానిగడ్డ, కొత్తపేట, సుందరాపురం, కేశంపేట గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూలవానిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన నేతలు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేస్తామని గొప్పగా చెప్పి ఎక్కడి పనులు అక్కడే వదిలేసి పోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమైవడంతో పాటు ప్రజలకు నరకం చూపించిన నేతలు బిఆర్ఎస్ వాళ్ళు అన్నారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన నాటి ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో పరిపాలించిన నేతలు ప్రజల బాగోగులు మరచి కుటుంబ ఆస్తులు భూములు పెంచుకోవడానికి పరిమితమయ్యారని మండిపడ్డారు. గత ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటు చేయలేదని ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వారి సంక్షేమానికి డ్వాక్ర బిల్డింగులతో పాటు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం నాటి ఇందిరాగాంధీ స్ఫూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో పరిపాలించిన నేతలు మహిళలకు ఏమి చేశారో ఇప్పుడు పరిపాలిస్తున్న ప్రభుత్వం మధ్య తేడా గమనించాలని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించి అప్పుల కుప్పగా మార్చిందన్నారు. గతంలో పరిపాలించిన ఎమ్మెల్యే ఇప్పుడు పరిపాలిస్తున్న ఎమ్మెల్యే మధ్య తేడాను ప్రజలు గమనించాలన్నారు. కొందరు బిఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు, మద్యం కుంభకోణాలలో ఇరుక్కుని ఆంబోతుల రాష్ట్ర ముఖ్యమంత్రిని దూషించడం మానుకోవాలన్నారు. గతంలో మండలాన్ని పరిపాలించిన నాయకులు ఆక్రమాలకు పాల్పడితే, నేడు పార్టీలకతీతంగా పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని నాయకులందరూ కలిసికట్టుగా ఉండి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో కిష్టయ్య, తహసిల్దార్ ఆజాం అలీ, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్, భాస్కర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, అనసూయమ్మ, గిరి యాదవ్, కరుణాకర్ రెడ్డి, నిర్దవెల్లి అమేర్, విజేందర్ రెడ్డి, రావుల పెంటయ్య, శ్రీనాథ్, కోదూరు రాములు, యారం భాస్కర్ రెడ్డి, తైద పర్వతాలు, సమీర్, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**హన్మకొండ మహా;** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం మరియపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. బోధన అంశానికి సంబంధించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకు బోర్డుపై రాయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా పద్ధతిని కలెక్టర్ గమనించారు. పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటగదిని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా అని వంట కార్మికులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

**అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

ఐనవోలు మండలం సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను చదువుతున్న చిన్నారుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న చిన్నారుల తల్లులు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామానికి చెందిన ఎంతమంది చిన్నారులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారని అంగన్వాడి టీచర్, స్థానికులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని, గ్రామానికి చెందిన ఐదేళ్ల లోపు చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించేందుకు అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో యువకుడు అరెస్ట్



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న యువకుడిని అరెస్టు చేసి బుధవారం కోర్టులో హాజరు పరిచినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన అనపర్తి రాజేష్ (20), బస్టాండ్ సమీపంలో కూరగాయల మార్కెట్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తనిఖీ చేయగా, అతని వద్ద 1300 గ్రాముల నిషేధిత గంజాయి దించినప్పుడు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. అనపర్తి రాజేష్ పై మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం (NDPSAct)ప్రకారం కేసునమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించి నామని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ఈ తరహా నేరాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్ ప్రజలకు సూచించారు .



## సన్నబియ్యం విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు

■ జిల్లా కలెక్టర్ రాజర్శి షా

ఆదిలాబాద్, మహా ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విక్రయించిన వారి కార్డు లు రద్దు చేయబడుతాయని జిల్లా కలెక్టర్ రాజర్శి షా అన్నారు. బుధవారం ఇచ్చోడ, బోథ్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి కార్డులు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, ఆత్మ ఛైర్మెన్ రాజుయదవ్, ఏఎంసి ఛైర్మెన్ గంగారెడ్డి, ఆర్డీవో స్రవంతి, తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపిడిఓ, రెవెన్యూ , పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి




ఆదిలాబాద్, మహా మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మెలగాలని డీసీపీవో రాజేంద్ర ప్రసాద్, సి.ఐ పద్మ తెలిపారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ లో బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. చైల్డ్, హ్యూమన్ ట్రాఫికింగ్ జరుగుతున్న తీరును ఉదాహరణలతో సహా వివరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించి... రైలు భోగీలకు అతికించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... చైల్డ్, హ్యూమన్ ట్రాఫికింగ్ ఇటీవల కాలంలో పెరిగిందని, అనుమానిత వ్యక్తుల పట్ల కొంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని అన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న పిల్లలను అపహరించి మాదక ద్రవ్యల అక్రమ రవాణా, భిక్షాటన వంటి వాటి కోసం వినియోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరిపైన అనుమానం వచ్చినా, చైల్డ్ ట్రాఫికింగ్ జరుగుతుందని తెలిసినా వెంటనే 1098 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ షియారామ్, ఆర్పీఎఫ్ ఎస్సై వినోద్ పాటిల్, మిషన్ శక్తి కో ఆర్డినేటర్ యశోద్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కిల్లారే వినోద్, సిబ్బంది కిరణ్, సౌజన్య, కృషవేణి, శ్రీకాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిమ్స్ కళాశాల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగింది



మంచిర్యాల, మహా : మిమ్స్ కళాశాల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని సహస్ర మృతి చెందిందని ఆరోపిస్తూ మృతురాలి కుటుంబ సభ్యులు లక్షటి పేట ఐబీ చౌరస్తాలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మృతరాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మిమ్స్ కళాశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేశాయి. లక్షటి పేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి సహస్ర జిల్లా కేంద్రంలోని మిమ్స్ కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతుందని అన్నారు. మంగళవారం సాయంత్రం కాలేజీ మూడో అంతస్తు నుండి కిందపడడంతో తీవ్ర గాయాల పాలయ్యిందని వారన్నారు. గాయాల పాలైన మృతురాలని హాస్టల్ సిబ్బంది స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి అత్యున్నత చికిత్సకు హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో సహస్ర మృతి చెందిందని పేర్కొన్నారు. సహస్ర కుటుంబానికి న్యాయం చేసి, ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. గత కొంతకాలంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగిస్తున్న హాస్టల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

-మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర



రాజేంద్రనగర్ మహా ; తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం బండ్లగూడ జాగిర్ మున్సిపాలిటీ పరిధిలో పరిసరాను పరిశుభ్రంగా ఉంచుకోవాలి తడి చెత్త పొడి చెత్తను వేరు వేరుగా మున్సిపాలిటీ బండ్లల్లో వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1 వ డివిజన్ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీలో తడి చెత్త పొడి చెత్త హానికరమైన పదార్థాల పై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. డివిజన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , పబ్లిక్ టాయిలెట్స్, క్లీనింగ్ ప్రక్రియను కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించారు. వర్షాకాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే ఆటోలనే తడి చెత్త పొడి చెత్త వేయాలన్నారు. వ్యాపార సముదాయ యజమానులు చెత్తా బండ్ల లోనే చెత్తను వేరువేరుగా చేసి వేయాలన్నారు. ప్రతి ఇంటి ముందు పిచ్చి మొక్కలు గడ్డిని పెరగకుండా చూసుకోవాలి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, మున్సిపల్ కార్మికులు, సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువ 'వికాసం' ఏదీ..?

- స్వయం ఉపాధి రుణాలకు లభించని మోక్షం
- మూడు నెలలు గడుస్తున్నా ముందుకు సాగని పథకం
- ప్రభుత్వం నుంచి స్పష్టత లేదని చెబుతున్న అధికారులు
- వేయి కళ్లతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత




**ఆదిలాబాద్, మహా :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ముందడుగు పడటం లేదు. పథకం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా పురోగతి కనిపించడం లేదు. ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి యువతకు ఉపాధి కల్పించాలని భావించినప్పటికీ..ఆర్థిక సమస్యల కారణంగానే స్వయం ఉపాధి రుణాలు అందించడంలో ఆలస్యం జరుగుతోందని తెలుస్తోంది. ఫలితంగా ఈ రుణాల కోసం దరఖాస్తులు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ యువత ప్రభుత్వ చేయూత కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే వివిధ రకాల పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీ.. యువ వికాసం మాత్రం వెనుకబడిపోవడంతో ఈ పథకంపై భారీగా ఆశలు పెట్టుకున్న నిరుద్యోగుల్లో నిరాశ కనిపిస్తోంది. కేవలం దరఖాస్తులు మాత్రమే స్వీకరించగా.. వాటి పరిశీలన మాత్రం చేపట్టడం లేదు. ఫలితంగా జిల్లాలో ఎందరికి రుణం మంజూరైందో కూడా ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది.

**నిరుద్యోగుల్లో ఆశలు..**

ప్రస్తుతం నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండటం..ఉన్నత చదువులు అభ్యసించినా ఉద్యోగాలు లభించకపోవడంతో అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పోటీ పరీక్షల ద్వారా కొంత మేర ఉద్యోగాలు భర్తీ చేసినా.. నిరుద్యోగ సమస్య మాత్రం సమసిపోవడం లేదు. ఫలితంగా స్వయం ఉపాధి రంగంపై అనేక మంది యువత ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రభుత్వం సైతం వీరికి ఆర్థికంగా చేయూత అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. నిరుద్యోగ యువతకు రూ.50వేల నుంచి రూ.4లక్షల వరకు రాయితీపై బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయాలని భావించింది. ఇందుకు బడ్జెట్ లోనూ ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. ఉపాధి అంశాలు, వ్యవసాయం, పశుపోషణ, సొంత వ్యాపారం ఇలా 75 రకాల యూనిట్లను నెలకొల్పేందుకు అవకాశం కల్పించింది.

**ముందడుగు లేక నిరాశ**

ప్రభుత్వం ఈ ఫథకం కింద ఈ ఏడాది మార్చి 17 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించింది. పలుమార్లు గడువు పెంచింది. దీంతో జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సుమారు 6వేల మంది అభ్యర్థులు దరఖాస్తులు అందించగా.. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం రూ.14,100మందికి పైగానే అందజేసినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో స్వయం ఉపాధి కోసం కొందరికి మాత్రమే రుణాలను అందించగా.. నిరుద్యోగ యువతలో తీవ్ర నిరాశ వ్యక్తమైంది. తాజాగా ఈ ప్రభుత్వంపై నమ్మకంతో దరఖాస్తులు చేసిన నిరుద్యోగులు ప్రభుత్వ నిర్ణయంపై ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ సుమారు మూడు నెలలకు పైగా కావస్తున్నా ఈ రుణాలు అందించడంపై ప్రభుత్వం స్పష్టతనివ్వకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటిలోగా రుణాలు అందిస్తారో ఆయా శాఖల అధికారులకు కూడా స్పష్టత లేకపోవడంతో నిరుద్యోగుల్లో నిరాశ వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి త్వరగా రుణాలు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**హన్మకొండ మహా;** భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, ఆర్ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైన్ జంక్షన్ల పై వెంటనే మెష్ లు ఏర్పాటు చేయాలి



**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని మురుగు కాలువల జంక్షన్ లపై వెంటనే మెష్ లు ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పురపాలక ఆధ్వర్యంలో చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి వరంగల్ పట్టణంలోని పలు మురుగు కాలువల జంక్షన్ లను,మురుగునీరు నిలిచే ప్రాంతాలను మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ వరంగల్ పట్టణంలోని బట్టల బజార్ , కృష్ణ కాలనీ, పోచమ్మ మైదాన్, కాశి బుగ్గ, డి మార్ట్ ముందు, చార్బోలి, ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ప్రాంతాల్లో మురుగు కాలువల జంక్షన్ లను, మురుగునీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో దాదాపు 100 మురుగు కాలువ జంక్షన్ ఉన్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెష్ ఏర్పాటు చేయడంతో పాటు డ్రైన్ వరద నీరు సాఫీగా వెళ్లేలా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. ఐసీసీసి కు మ్యాపింగ్ చేసి, క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలన్నారు. మురుగు కాలువలపై కల్వర్టులు లేని చోట తక్షణమే నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి,ఈఈ శ్రీనివాస్, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిఈ లు, ఏఈలు సానిటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పట్నంలో అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** బుధవారం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం, అదిబట్ల ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు ఏమ్మెల్యే రంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నామని, మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు. గ్రామాలలో ప్రతి అర్హులైన ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు చొరవ చూపాలని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండాలని అన్నారు. అర్హులైన వారి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకొని, అందని యెడల వారికి లబ్ధి చేకూరేలా చేయాలని గ్రామాలలో కార్యదర్శులు మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్ చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, ఎమ్మార్వో సునీత, మునిసిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీడ్స్ బాల్స్ తో సహజంగా మొక్కలు పెరుగుతాయి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాలని, విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పర్యావరణ సంరక్షణ పై, పచ్చదనం వలన కలిగే ప్రయోజనాల పై అవగాహన కలిగించాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా అమన్ గల్ మండలంలోని గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని సీడ్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీడ్ బాల్తయారీ పురాతన కాలం నాటిదని, జపాన్ లో సీడ్ బాల్ తయారీ విధానం ఉండేదని, విత్తన బంతులను బంక మట్టి, కంపోస్ట్ వంటి వాటితో కలిపి బంతులుగా తయారు చేస్తారని, అడవులలోని ఖాళీ ప్రదేశాలలో, మనుషులు, వాహనాలు వెళ్లని ప్రాంతాల్లో ఈ విత్తన బంతులను విసిరితే చాలు వాటిలో ఉన్న విత్తనాలు మొలకెత్తుతాయని అన్నారు. ఇది సహజంగా మొక్కలు పెరిగేలా చేస్తుందని, రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు, వాటికవే మొక్కలు మొలకెత్తుతాయని తెలిపారు. స్థానిక విత్తనాలు, బంక మట్టి, కంపోస్ట్ మిశ్రమంతో తయారు చేయబడిన విత్తన బంతులను (సీడ్ బాల్స్) బహిరంగ లేదా బంజరు ప్రాంతాలలో వేయడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు. విరివిగా చెట్లను నాటడం వలన అడవిని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. రాష్ట్రమంతట పచ్చదనం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ చెట్లను నాటలని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలను పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను భాగస్వాములను చేయడం ఎంతో సంతోషంగా ఉందని, పిల్లలకు చిన్నతనం నుండే ప్రకృతి పట్ల, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగించాలని తెలిపారు. ఇది చాలా మంచి కార్యక్రమమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఓపెన్ ఫారెస్ట్ లో చెట్లను నాటడం కష్టంగా మారినప్పుడు ఈ సీడ్ బాల్ (విత్తన బంతులు) కార్యక్రమం బాగా పని చేస్తుందన్నారు. పర్యావరణానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం మంత్రి విద్యార్థులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో, అధికారులతో కలిసి విత్తన బంతులను గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో వేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కనసర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ప్రియాంక వర్గీస్, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే జోరుగా ఇసుక అక్రమ రవాణా

**కాటారం, మహా :** మంథని నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జోరుగా ఇసుక అక్రమ దందా కొనసాగిందని యూత్ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని కాటారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో విమర్శించారు.తెల్లారి లేస్తే అధికార పార్టీ నాయకులపై బురద జల్లే ప్రయత్నం లో నిరదారనమైన ఆరోపణలు చేస్తున్నారని, ఆరోపణలు వాస్తవాలు అయితే ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రస్థాయి నాయకుల నుండి మండల స్థాయి నాయకుల వరకు పది సంవత్సరాల కాలంలో నిరంతరం రాత్రి పగలు లేకుండా అక్రమంగా ఇసుకను అధిక లోడుతో తరలించేవారనీ, మంథని నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కూడా తను కట్టుకున్న రాజగృహ ను అక్రమంగా తరలించిన ఇసుకతోనే నిర్మించుకున్నాడని ఆరోపించారు. అధికారం కోల్పోయాక కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులకి సంబంధించిన లారీ లు అధిక లోడుతో అక్రమంగా తిరుగుతున్నాయని గత కొన్ని రోజుల క్రితం పోలీస్ శాఖ పట్టు కున్న లారీ లు ఏ పార్టీ నాయకులకు సంబంధించి వ్యక్తిదో నిరూపించాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని చూస్తూ మతి భ్రమించి మాట్లాడుతున్నారని, ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకొని ఆధారాలతో నిరూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

**భూపాలపల్లి, మహా :** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రూ.42.64 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కోర్సులు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 172 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఇటి అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు ఉదయం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలను తెలిపే గోడపత్రికని ఆవిష్కరించారు.



## కంపెనీల్లో వివో..స్మార్ట్‌ఫోన్స్‌లో ఐఫోన్ 16 టాప్: కౌంటర్ పాయింట్ రీసెర్చ్

భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ ఈ ఏడాది రెండో త్రైమాసికం(ఏప్రిల్‌జూన్)లో సంఖ్యాపరంగా 8 శాతం వృద్ధిని సాధించింది. విలువ పరంగా 18 శాతం వృద్ధిని నమోదు చేసింది. తొలి త్రైమాసికంలో ఏర్పడిన మందగమనం తర్వాత మార్కెట్ బలంగా పుంజుకుంది. రెండో త్రైమాసికంలో అత్యధికంగా సరఫరా అయిన మొబైల్‌గా ఐఫోన్ 16 నిలిచింది. సంఖ్యాపరంగా వివో అగ్రస్థానంలో నిలిచింది. విలువ పరంగా శాంసంగ్, యాపిల్ ముందంజలో ఉన్నాయంటూ కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ తన నివేదికలో వెల్లడించింది. స్మార్ట్‌ఫోన్ మార్కెట్ పుంజుకోవడానికి.. కొత్త మొబైల్ లాంచ్‌లు, ఆకర్షణీయమైన మార్కెటింగ్, సమ్మర్ సేల్స్, భారీ డిస్కౌంట్ ఆఫర్లు, అందరికీ అందుబాటులో ఉండే ఈఎంఐ ఆప్షన్లు ప్రధాన కారణమని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ సీనియర్ అనలిస్ట్ ప్రచిర్ సింగ్ తెలిపారు. ముఖ్యంగా మిడ్, ప్రీమియం సెగ్మెంట్‌ల్లో ఇది స్పష్టంగా కనిపించిందని చెప్పారు. మెరుగైన స్థూల ఆర్థిక వాతావరణంతో పాటు వినియోగదారుల నమ్మకం, ఖర్చు సామర్థ్యం ఈ వృద్ధికి దోహదపడ్డాయన్నారు. ''రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి తగ్గడంతో కుటుంబాలపై బడ్జెట్ ఒత్తిడి తగ్గింది. రెపో రేటు తగ్గింపుతో ఫైనాన్సింగ్ సులభమైంది. అలాగే ఏడాది ప్రారంభంలో ప్రకటించిన పన్ను సడలింపుల వల్ల పొదుపు పెరిగి ఖర్చులకు అనుకూల వాతావరణం ఏర్పడింది'' అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రూ.45 వేల కంటే ఎక్కువ ధర ఉన్న అల్ట్రా ప్రీమియం సెగ్మెంట్ 37 శాతం వృద్ధిని నమోదు చేసిందని, ఇది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ధరల శ్రేణిగా మారిందని ప్రచిర్ సింగ్ తెలిపారు. విలువ పరంగా భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ జూన్ త్రైమాసికంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసినట్లు కౌంటర్‌పాయింట్ పేర్కొంది. వ్యాల్యూమ్ పరంగా చూస్తే వివో 20 శాతం వాటాను సొంతం చేసుకుంది. శాంసంగ్ 16 శాతం, ఒప్పో 13, రియల్‌మీ 10, షావోమీ 8 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. హోల్‌సేల్ విలువ పరంగా శాంసంగ్, యాపిల్ 23 శాతం చొప్పున వాటాతో అగ్రస్థానంలో నిలిచాయి. వివో 15, ఒప్పో 10, రియల్‌మీ 6, వన్‌ప్లస్ 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

## సీనియర్ సిటిజన్ బీమా ఖర్చులను ఆదా చేయండిలా..



ఆరోగ్య బీమా ఏ వయసు వారికైనా ముఖ్యమే. ముఖ్యంగా, సీనియర్ సిటిజన్లకు చాలా అవసరం. పదవీ విరమణ తర్వాత సరసమైన ఆరోగ్య సంరక్షణ బీమా పథకాన్ని కలిగి ఉండడం సీనియర్ సిటిజన్లకు చాలా ముఖ్యం. సీనియర్లకు ఆరోగ్య బీమా లేకుంటే వారి పదవీ విరమణ నిధిలో గణనీయమైన భాగాన్ని వైద్యపరమైన అత్యవసర పరిస్థితి కారణంగా కోల్పోయే అవకాశముంది. ఎందుకంటే, ప్రస్తుతం వైద్య ద్రవ్యోల్బణం ప్రకారం కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందినా సరే వారికి లక్షల రూపాయలు ఖర్చవుతుంది. సీనియర్ సిటిజన్లు తమ ప్రీమియంలు నిర్వహించదగిన పరిమితుల్లో ఉండేలా చూసుకోవడానికి ఖచ్చితంగా కొన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.

**కో-పే ఆప్షన్**

సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా ప్రీమియంలు పెరుగుతూనే ఉన్నందున, కోపే ఆప్షన్‌ను ఎంచుకోవడం ప్రీమియం ఖర్చును తగ్గించుకోవడానికి ఒక మార్గం. కోపేమెంట్ (సహచెల్లింపు)..బీమా ప్రీమియంను గణనీయంగా తగ్గిస్తుంది. పదవీ విరమణ తర్వాత పరిమిత ఆదాయం ఉన్నవారికి ఇది మరింత ఉపయోగకరం. ఉదాహరణకు, బీమా పాలసీలో 20% సహచెల్లింపు ఆప్షన్ తీసుకుంటే, మొత్తం ఆసుపత్రి ఖర్చు రూ. 1 లక్ష అయినప్పుడు, పాలసీదారుడు రూ. 20,000 చెల్లించాలి. మిగిలిన మొత్తాన్ని బీమా సంస్థ చెల్లిస్తుంది. అయితే, ఈ ఎంపిక ముఖ్యంగా ఆసుపత్రి అవసరం తక్కువగా ఉన్నవారికి లేదా ఖరీదైన చికిత్సలు అవసరం లేని వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

**ముందుగానే ప్రారంభించండి**

ప్రారంభ దశలోనే ఆరోగ్య బీమాను కొనుగోలు చేసి, దాన్ని ఎప్పటికప్పుడు పునరుద్ధరించడం ఉత్తమ విధానాల్లో ఒకటి. ఎందుకంటే తక్కువ వయసులో బీమా కొనుగోలు చేసినప్పుడు ప్రీమియం తక్కువగా ఉంటుంది. 60 ఏళ్ల వయసులో మొదటిసారి పాలసీని కొనుగోలు చేసే వ్యక్తితో పోలిస్తే, కనీసం 40 ఏళ్ల వయసులో బీమాను ప్రారంభించి దాన్ని కొనసాగించిన వ్యక్తి NCB, తక్కువ బీమా ప్రీమియం నుంచి ప్రయజనం పొందుతారు. పాలసీదారులు వార్షిక ప్రీమియం ప్లాన్ ఎంచుకోవచ్చు లేదా మూడు సంవత్సరాల పాలసీ ప్లాన్‌ను కూడా ఎంచుకోవచ్చు. ఇలాంటి ప్లాన్స్‌లో బీమా ప్రీమియంపై డిస్కౌంట్ లభిస్తుంది.

**ఫ్లోటర్ ప్లాన్**

సీనియర్ సిటిజన్లు కూడా ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్‌ను పరిగణించవచ్చు. ఎందుకంటే ఈ ప్లాన్ మొత్తం కుటుంబాన్ని పాలసీపరంగా ఒకే గొడుగు కిందకు తెస్తుంది. వ్యక్తిగత పాలసీలతో పోలిస్తే ప్రీమియం ఖర్చు తక్కువ. అంతేకాకుండా, చాలా బీమా సంస్థలు ప్లాన్‌లో ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి ఫ్లోటర్ పాలసీలపై డిస్కౌంట్లను అందిస్తున్నాయి. ఉదాహరణకు, న్యూ ఇండియా ఫ్లోటర్ మెడిక్లెయిమ్ పాలసీలో ముగ్గురు సభ్యులు ఉంటే, చెల్లించిన ప్రీమియంపై 10% వరకు తగ్గింపు పొందొచ్చు. ఈ పాలసీలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉంటే 15% తగ్గింపు పొందొచ్చు. అదే విధంగా, HDFC ఎర్గో సింగిల్‌ఫ్లోటర్ పాలసీలో కుటుంబ సభ్యులను చేర్చడంపై 10% వరకు ప్రీమియం తగ్గింపును పొందగలరు. అయితే, ప్రీమియం మొత్తాన్ని ప్లాన్‌లోని ఎక్కువ వయసు ఉన్న సభ్యుని ఆధారంగా నిర్ణయిస్తారని గుర్తుంచుకోవాలి. అందువల్ల, ఇటువంటి ప్లాన్‌ను ముందుగానే కొనుగోలు చేయడం ఉత్తమం.

**సూపర్ టాప్-అప్ ప్లాన్**

సాధారణ బేస్ పాలసీతో కలిపి సూపర్ టాప్‌అప్ ప్లాన్‌ను తీసుకోవడం వల్ల సీనియర్ సిటిజన్లు విస్తృత కవరేజీని పొందుతారు. ఇది సాధారణ ఆరోగ్య బీమా పథకం కంటే చాలా తక్కువ ఖర్చుతో లభిస్తుంది. ఒక సీనియర్ సిటిజన్..సూపర్ టాప్‌అప్‌ను కొనుగోలు చేసి దాన్ని ప్రభుత్వం అందించే PMJAY లేదా తమ పిల్లలు తీసుకున్న కార్పొరేట్ గ్రూప్ ఆరోగ్య బీమా పథకంతో కలిపి ఉపయోగించవచ్చు. ఆయుష్మాన్ భారత్ PMJAY పథకంలో 70 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారికి, వారి ఆదాయంతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీని అందిస్తుంది. ఉదాహరణకు, PMJAY లేదా ఇతర ప్రాథమిక పాలసీ రూ. 5 లక్షల వరకు చెల్లించగలదు అనుకున్నప్పుడు, చికిత్సకు ఇంకా ఎక్కువ ఖర్చు అవసరమైతే, సూపర్ టాప్‌అప్ అదనంగా రూ. 10 లక్షలు చెల్లించగలదు. అయితే, సీనియర్ సిటిజన్లు తమ పిల్లలకు ఆఫీసు/కంపెనీలో అందించే ప్రాథమిక ఆరోగ్య బీమా పథకం కింద సూపర్ టాప్ అప్ ప్లాన్‌ను లింక్ చేస్తారో లేదో తనిఖీ చేసుకోవాలి. టాప్‌అప్ లేదా సూపర్‌టాప్‌అప్ ప్లాన్..బేస్ పాలసీ కంటే చాలా చౌకగా ఉంటుంది. కాబట్టి ఇది సీనియర్ సిటిజన్లకు చాలా విలువైనది. ఇది కొద్దిగా ఖర్చుతో కూడుకున్నది అయినప్పటికీ వారి బీమా కవరేజీని బాగా పెంచుతుంది. సూపర్ టాప్‌అప్‌ను తీసుకోవడం వల్ల తక్కువ కవరేజీతో బేస్ పాలసీ ఎంచుకోవచ్చు, తద్వారా ప్రీమియం కూడా తగ్గుతుంది.

**అధిక మినహాయింపు**

బీమా ప్రీమియం తగ్గించుకోవడానికి ఇది మరొక మార్గం. మీ ప్లాన్‌కు అధిక మినహాయింపును ఎంచుకోవచ్చు, ఎందుకంటే, ఇది తక్కువ ఆరోగ్య బీమా ప్రీమియంకు దారితీస్తుంది. దాన్ని ఒక ఉదాహరణతో అర్థం చేసుకుందాం. మీకు రూ.1 లక్ష మినహాయింపు (Deductible)తో ఆరోగ్య పథకం ఉందని అనుకుందాం. ప్లాన్‌కు సంబంధించిన బీమా మొత్తం రూ.6 లక్షలు, మీ ఆసుపత్రి బిల్లు రూ.5 లక్షలు అయ్యింది. ప్లాన్‌లో రూ.1 లక్ష మినహాయింపు ఉన్నందున, మీరు సొంతంగా రూ.1 లక్ష చెల్లించాలి, మిగిలిన రూ.4 లక్షలను బీమా సంస్థ చెల్లిస్తుంది. అయితే, సొంతంగా ఖర్చులను భరించడానికి తగినంత నిధులు మీ వద్ద ఉన్నప్పుడు మాత్రమే ఇలాంటి ఎంపికను పరిగణించాలి. తరచూ ఆరోగ్య బీమాను క్లెయిం చేసేవారికి ఇది సరికాదు.

**జీవనశైలి**

ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం వల్ల అది జీవితంలోని అన్ని దశలలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి, బీమా సంస్థలు ప్రీమియం మొత్తంపై డిస్కౌంట్ ఇస్తున్నాయి. ఆరోగ్యంగా ఉండడానికి, మీ ఆరోగ్య పథకం ప్రీమియం ఖర్చును తగ్గించుకోవడానికి మీరు బీమా సంస్థల వెల్‌నెస్ కార్యక్రమాలలో కూడా పాల్గొనవచ్చు.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



## అప్పటిలోగా పాక్ లింకులేంటో చెప్పాలి: గౌరవ్ గొగోయ్‌కు హిమంత హెచ్చరిక

పాకిస్థాన్‌తో లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ సతీమణికి ఉన్న సన్నిహిత సంబంధాలేమిటని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ ప్రశ్నించారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా ఆ వివరాలను బహిర్గతం చేయకపోతే.. ఆమెపై రాష్ట్రం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని భావించి.. తమ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనిని ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎన్ఐఏకు బదిలీ చేయాలని సూచిస్తానని చెప్పారు. గొగోయ్ సతీమణి ఎలిజిబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్‌ను పలు మార్లు సందర్శించారని భాజపా ఆరోపించింది. అంతేకాదు.. ఆ దేశ జీతం పై పనిచేస్తున్నారంటూ విమర్శించింది. పార్లమెంట్‌లో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది. దీనిపై గౌరవ్ కూడా సమాధానం చెబుతూ ''ప్రధాని మోదీ పాక్‌కు వెళ్లకముందే ముందే అక్కడికి వెళ్లాను. ఆ విషయాన్ని ఆయన (అమిత్‌షా) ఎందుకు ప్రస్తావిస్తున్నారో తెలియడంలేదు'' అని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను దాచిపెడుతోందని పేర్కొన్నారు.

ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ మన దేశంపై పాక్ కుట్రలను సాగనివ్వకూడదని గౌరవ్ గొగొయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఆపరేషన్లో మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? సైనిక చర్య నిలిపివేతకు ఎవరి ముందు మోదీ లొంగిపోయారు? పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?.. అనేవి వివరించాలని డిమాండ్ చేశారు. దేశానికి, సైన్యానికి అనుకూలంగానే తాము మాట్లాడుతున్నామని, శత్రువులుగా మాత్రం తమను పరిగణించవద్దని అన్నారు. ఈ వ్యాఖ్యల తర్వాత హిమంత బిశ్వశర్మ హెచ్చరికలు వెలువడటం గమనార్హం.

## ఉగ్రవాదుల తలలో తూటాలు దించాం: అమిత్ షా




పహల్గాం దాడిలో లష్కరే తొయిబా హస్తం ఉందని.. 'ఆపరేషన్ మహాదేవ్'లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదులతో ఈ విషయం స్పష్టంగా తెలిసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పహల్గాంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను మట్టుబెట్టాలని ప్రజలు కోరుకున్నారని, అందుకు తగినట్లుగానే భద్రతా దళాలు వారి తలపై తూటాలు పేల్చాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో మాట్లాడిన అమిత్ షా.. మతానికి సంబంధించిన వివరాలు అడుగుతూ మహిళలు, చిన్నారుల ముందే ఉగ్రవాదులు అత్యంత అనాగరిక చర్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ భద్రత అనేది కాంగ్రెస్ ప్రాధాన్యం కాదని, రాజకీయాలు చేయడమేనని అమిత్ షా విమర్శించారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలకు ఆ పార్టీ పాల్పడుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ మనస్తత్వాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పాయన్నారు. ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్' పేరుపైనా కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ ప్రశ్నలు లేవనెత్తారని అన్నారు. మొఘల్ సామ్రాజ్యంపై శివాజీ మహారాజ్ పోరాడుతున్నప్పుడు ఆ యుద్ధం పేరు కూడా 'హర హర మహాదేవ్' అని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పీవోకేను పాకిస్థాన్‌కు అప్పగించిందని, భాజపా ప్రభుత్వం మాత్రం తిరిగి దానిని స్వాధీనం చేసుకుంటుదని ధీమా వ్యక్తం చేశారు.

**రహస్య టన్నెల్‌ను మూసేశారు.. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టారు..!**

ఉగ్రవాదులపై దాడి చేసిన సమయంపై వచ్చిన సందేహాలను అమిత్ షా నివృత్తి చేశారు. సీఆర్పీఎఫ్, ఆర్మీ, జమ్మూ పోలీసులు పర్వత ప్రాంతాల్లో ఉంటూ డ్రోన్లతో పంపించిన ఆహారాన్ని తీసుకున్నారని వివరించారు. ఇలా అత్యంత ప్రతికూల వాతావరణంలో భద్రతా దళాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టి.. ముష్కరులను మట్టుబెట్టాయని చెప్పారు.

## ట్రంప్‌తో మోదీ స్నేహం ఇంతేనా..?: సుంకాలపై మండిపడ్డ విపక్షాలు



భారత్ నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25శాతం సుంకాలు, పెనాల్టీ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించిన విపక్షాలు.. అమెరికా అధ్యక్షుడితో మోదీ స్నేహం ఇంతేనా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ మాట్లాడుతూ..''భారత ఉత్పత్తులపై 25శాతం సుంకాలతోపాటు పెనాల్టీ విధించడం మోదీతోపాటు భారత్‌కు ఎదురుదెబ్బ. పొగడ్తలతో చివరకు సుంకాలు మిగిలాయి. వీరిద్దరి మధ్య స్నేహం ఇంతేనా. హౌడీ మోదీ, నమస్తే ట్రంప్ కార్యక్రమాలతో ప్రయోజనం ఏమీ లేదు. భారత్‌అమెరికా స్నేహం నుంచి మనకేం లభించింది. ఆపరేషన్ సిందూర్‌ను ఆపానని ట్రంప్ 30 సార్లు అన్నారు. ఈ చర్య అమెరికా మనల్ని బ్లాక్‌మెయిల్ చేయడమే. వీటికి ప్రధాని మోదీ భయపడకూడదు. ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని అమెరికాకు దీటుగా సమాధానం ఇవ్వాలి'' అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రియాన్ స్పందిస్తూ.. ''56 అనేది 25 కన్నా తక్కువ. ట్రంప్ 25శాతంపై (ప్రధాని మోదీ) ఇప్పుడేం చెబుతారు'' అని పేర్కొంటూ గతంలో ట్రంప్‌నకు మద్దతుగా ప్రచారం చేసిన మోదీ వ్యాఖ్యలతో కూడిన ఓ వీడియోను పోస్టు చేశారు. ఈసారి మళ్లీ ట్రంప్ ప్రభుత్వమే వస్తుందని అందులో ఉన్న విషయాన్ని మళ్లీ ప్రస్తావించారు. ఇదే అంశంపై రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) ఎంపీ మనోజ్ ఝా పార్లమెంటు కాంప్లెక్సులో మీడియాతో మాట్లాడారు. మన ప్రభుత్వం లోపాలను అంగీకరించాలని, ప్రతి ఒక్కరిని విశ్వాసంలోకి తీసుకోవాలని అన్నారు. ఇక ట్రంప్ నిర్ణయం భారత్‌కు మరో అవమానకర విషయమని సీపీఐ ఎంపీ సందోష్ కుమార్ పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డీఎంకే నేత తిరుచ్చి శివ డిమాండ్ చేశారు. రష్యా నుంచి సైనిక పరికరాలు, చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌కు శిక్ష విధిస్తున్నారని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జనరల్ సెక్రటరీ దీపాంకర్ భట్టాచార్య సోషల్ మీడియాలో పేర్కొన్నారు. భారత ప్రభుత్వానికి ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇది ఆమోదయోగ్యం కాదని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అభిప్రాయపడ్డారు. మరో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ట్రంప్ తనకు మంచి మిత్రుడని మోదీ చెబుతున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడి ఎజెండా మాత్రం స్పష్టంగా తెలిసిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వాణిజ్యం ఒప్పందంపై చర్చలు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# నటి ఇంట విషాదం.. రెండు రోజుల తర్వాత పోస్ట్



నటి పాయల్ రాజ్‌పుత్ ఇంట విషాదం నెలకొంది. ఆమె తండ్రి విమల్ కుమార్ రాజ్‌పుత్ (67) కన్నుమూశారు. కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతోన్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచినట్లు పాయల్ తెలిపారు. 'ప్రతిక్షణం నిన్ను మిస్ అవుతూనే ఉంటాను నాన్న' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.'క్యాన్సర్‌ను జయిస్తావని అనుకున్నాను. మీకు మనోధైర్యం ఇవ్వడానికి నేను చేయాల్సినదంతా చేశాను. మిమ్మల్ని కాపాడుకునే పోరాటంలో విజయం సాధించలేకపోయాను. క్షమించండి నాన్న' అని ఎమోషనల్ అయ్యారు. ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు ఈ పోస్ట్‌కు కామెంట్స్ పెడుతున్నారు. ధైర్యంగా ఉండాలని కోరుతున్నారు. 'ఆయన ఎప్పుడూ మీతోనే ఉంటారు' అని లక్ష్మీరాయ్ ధైర్యాన్నిచ్చారు.


## బలంగా ఉండటమంటే అదే

నిత్యం యవ్వనంగా మెరిసిపోయే మన సినీతారలు అందం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటారు. ఈ విషయంలో ముందు వరుసలో ఉంటుంది కథానాయిక సమంత. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా... ఫిట్‌నెస్‌కు ఎక్కువ ప్రాధాన్యమిస్తుంటుంది. గతంలో జిమ్‌లో 100 కిలోల బరువున్న బార్బెల్‌ను సులువుగా ఎత్తి అభిమానుల్ని ఆశ్చర్యపరిచిన సామ్.. తాజాగా డెడ్‌హ్యాంగ్ ఛాలెంజ్‌ను తీసుకుంది. 90 సెకన్ల పాటు ఈ వ్యాయామం చేసింది. తాజాగా ఓ ట్రైనర్ సమంత స్వీకరించిన ఈ ఛాలెంజ్ గురించి వివరిస్తూ దానికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. "మీరు ఎలా కనిపిస్తున్నారు అనేది విషయం కాదు. మీ వారసత్వం ఏమిటనేది కూడా ముఖ్యం కాదు. సెల్ఫీలు పంచుకోవడం కూడా ప్రాధాన్యం కాదు.. ఎవరూ చూడనప్పుడు మీరు ఎంత బలంగా ఉన్నారనేదే ముఖ్యం" అని వ్యాఖ్యల్ని జోడించారు.




## 'హిట్ అండ్ రన్' కేసు.. నటి నందినీ కశ్యప్ అరెస్టు

హిట్ అండ్ రన్ కేసులో నటి నందినీ కశ్యప్‌ను గువాహటి పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో ప్రవేశ పెట్టనున్నట్టు డీసీపీ (ట్రాఫిక్) జయంత సారథి తెలిపినట్టు జాతీయా మీడియాలో వార్తలొచ్చాయి. తన కారుతో ఓ స్టూడెంట్‌ను ఢీ కొట్టి, అక్కడి నుంచి పారిపోయారంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు నటిపై పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. చికిత్స పొందుతూ విద్యార్థి మంగళవారం రాత్రి మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిని కారు ఈ నెల 25న తెల్లవారుజామున 3 గంటలకు దఖింగావ్‌లో విద్యార్థి సమియుల్ హక్‌ను ఢీ కొట్టింది. ఆ సమయంలో కారును నందినే డ్రైవ్ చేసింది. ప్రమాదంలో సమియుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న కొందరు నటి కారును ఆపేందుకు ప్రయత్నించినా ఆమె ఆపలేదు. చివరకు కహిలిపారాలోని ఓ అపార్ట్‌మెంట్ వద్ద కారును గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నందిని కారును సీజ్ చేశారు. ఆమెను విచారించగా తన ప్రమేయం లేదని పోలీసులకు చెప్పినట్టు సమాచారం.



## ఎవరి కోసమో నేను మారను.. లైఫ్ అన్నీ నేర్పిస్తుంది: విజయ్ దేవరకొండ

తన మనసుకు తోచిందే మాట్లాడుతానని, ఎవరి కోసమో మారనని నటుడు విజయ్ దేవరకొండ అన్నారు. మునుపటితో పోలిస్తే ప్రస్తుతం పద్ధతిగా మాట్లాడుతున్నందుకు కారణమేంటని ఓ విలేకరి ప్రశ్నించగా విజయ్ స్పందించారు. "నేనెప్పుడూ నాకు ఏది అనిపిస్తే అదే మాట్లాడతా. ఈరోజు ఇలా మాట్లాడాలని అనిపిస్తోంది. 'ఎవరూ నన్ను తక్కువ చేసి మాట్లాడకూడదు. నన్ను నేను ప్రొటెక్ట్ చేసుకోవాలి. నేను అనుకున్నది సాధించాలి' అన్న ఆలోచనలతో కెరీర్ ప్రారంభంలో దూకుడుగా ఉన్నానేమో. సినిమాల్లోనూ చూస్తుంటాం కదా.. హీరో ముందుగా పవర్‌ఫుల్‌గా ఉంటాడు. అమ్మ, అమ్మాయి ఎవరో ఒకరి వల్ల తర్వాత సాఫ్ట్ అయిపోతాడు" అని పేర్కొన్నారు. ఇది 'కింగ్డమ్'లో పోషించిన పాత్ర వల్ల వచ్చిన మెచ్యూరిటీనా? గత అనుభవాల వల్ల వచ్చిందా? అని అడగ్గా.. వయసు పెరుగుతోంది కదా అని సరదాగా అన్నారు. ఆ తర్వాత, జీవితం అన్నీ నేర్పిస్తుందని పేర్కొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com